


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 1 ఆగస్టు 2025 | 15 పేజీలు




# నిద్దరోతున్న నిఘా వ్యవస్థ..!

- వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న పట్టణ ప్రజలు
- పట్టణంలో పనిచేయని నిఘా నేత్రాలు
- ప్రజల రక్షణ గాలికొదిలేసిన నిఘా వ్యవస్థ

2లో

సూర్య, రాయికల్

# మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

- మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి
- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

2లో

సూర్య, గంభీరావుపేట



### పదేళ్లుగా ఎదురు చూస్తున్న

## రేషన్ కార్డుల కల నెరవేరింది

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య గొల్లపల్లి**

గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.గురువారం రోజున ధర్మ పురి నియోజకవర్గంలోని గొల్లపల్లి మండలంలో ఫంక్షన్‌హాల్‌లో అర్హులైన లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌తో కలిసి పంపిణీ చేశారు.అదే విధంగా 67మంది లబ్దిదారు లకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ ప్రతి నియో జకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశిం చారు. అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ లేదంటే ప్రజాపాలనలో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు (మిగతా 2లో)




### రూ.100 విషయంలో తలెత్తిన వివాదం..

## ఒకరి హత్య

**సూర్య-గోదావరిఖని:**

ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్ షిప్‌లో ఒక ప్రైవేటు కంపెనీకి సంబంధించి నిర్మాణ పనులు చేపడుతున్న కార్మికుల మధ్య రూ.100 విషయంలో తలెత్తిన గొడవ చివరికి వినోద్ బుభాజీ సోంకర్(44) అనే కార్మికుని ప్రాణాలను బలి తీసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఎన్టీపీసీలో క్వార్టర్ల నిర్మాణ పనులు జరుగు తున్నాయి. మహారాష్ట్ర నుంచి వచ్చిన ఐదుగురు కలిసి ఒక గదిలో ఉంటూ నిర్మాణ పనుల్లో పాల్గొంటున్నారు. ఇదిలా ఉండగా బుధవారం వీరిలో మనోజ్ అనే వ్యక్తి నీలకంఠ అనే వ్యక్తికి రూ.300 అప్పుగా (మిగతా 2లో)



## అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ సస్పెన్షన్

**- గంగాధర సిడిపిఓకు షోకాజ్ నోటీస్ జారీ**

**సూర్య కరీంనగర్**

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్ప తి ఉత్తర్వులు జారీ చేశారు. గంగాధర సిడిపిఓ నర్సింగా రాణికి షోకాజ్ నోటీస్ ఇచ్చారు.ఈనెల 30వ తేదీ బుధ వారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి మండలం రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా నిరుపయోగంగా ఉన్న అంగన్వాడీ కేంద్రం గదిలో ఆట వస్తువులు ఉంచి తాళం వేయడం, పిల్లలు ఉపయోగించే వాష్ రూములకు అంగన్వాడీ పని వేళల్లో తాళం వేసి ఉంచడం, పిల్లల హాజరు తక్కువగా నమోదవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి కారణాలవల్ల రుక్మాపూర్ (మిగతా 2లో)

# మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

**సూర్య గంభీరావుపేట**



మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని,మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి గంభీరావుపేట మండలం లింగన్న పేట గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిపే 3వ పెట్రోల్ బంక్ ప్రారంభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమం ఎజెండాగా ఇందిరమ్మ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు. ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా ప్రపంచం కొనియాడేలా ఇందిరమ్మ పాలన చేసిందని అన్నారు. బ్యాంకుల జాతీయకరణం, గరిబీ హఠావో నినాధంతో ప్రత్యేక కార్యక్రమాలు, కూడు, గుడు,గుడ్డ అమలు, దళితులకు భూ పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. పేద ప్రజల, మిడిల్ క్లాస్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ వారి అభ్యున్నతికి పని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో నిర్మించిన శ్రీరాంసాగర్, మానేర్, నాగార్జున సాగర్, కడెం, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులు నేటికి ప్రజలకు సేవలు అందిస్తున్నాయని అన్నారు. రైతును రాజు చేసేందుకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను ప్రారంభించామని అన్నారు. మహిళలకు వడ్డి లేని రుణాలు పథకం ప్రారంభించి రెండు సార్లు ఇప్పటికే చెల్లింపుల చేశామని అన్నారు. గత పాలకులు వడ్డి లేని రుణాల లబ్ధి మహిళలకు ఎగొట్టిందని ఆయన విమర్శించారు. మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకేపి ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలు వడ్డి లేని రుణాలు మహిళా సంఘాలకు అందించడంతో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.



**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,**



మన జిల్లాలో ఒక పెట్రోల్ బంక్ దివ్యాంగుల ద్వారా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నారాయణ పేట జిల్లాలో మొదటి సారి ప్రారంభిఝ చారని, అనంతరం సంగారెడ్డి జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటైందని, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిచే 3వ పెట్రోల్ బంక్ సిరిసిల్ల జిల్లాలో ప్రారంభించామని అన్నారు. రాబోయే 3 నెలలో మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెట్రోల్ బంక్ ద్వారా లక్షల రూపాయల ఆదాయం వస్తుందని, ఆ నిధులను రివాల్వింగ్ ఫండ్ లో పెట్టి బాగా వినియోగించుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను త్వరగా పూర్తి చేయడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బంది కు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అదికారి లక్ష్మీ రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరి శెట్టి విజయ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శహన్మండ్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, తహసిల్దార్ మారుతీ రెడ్డి, ఎంపీడీవో రాజేందర్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య , మహిళా సంఘాల సభ్యులు స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిద్దరోతున్న నిఘా వ్యవస్థ..!

**సూర్య, రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం ఓ పక్క డ్రగ్స్ మాఫియాను, దొంగతనాలను అరికట్టేందుకు రోజురోజుకు వినూత్నమైన పద్ధతిలో రక్షణ వ్యవస్థను ముందుకు తీసుకెళ్తుంటే,మరోపక్క ప్రజలకు అందుబాటులో రక్షణ అధికారులు,వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. జగిత్యాల జిల్లాలోని అతిపెద్ద మండలం గా పేరుగాంచిన రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసన నిఘా నేత్రాలు పనిచేయక ఏళ్లు గడుస్తున్న పట్టించుకునే వారు లేరు. దీంతో రాయికల్ పట్టణంలో,మండలంలో నిఘా వ్యవస్థ నిద్రపోతున్నదనీ ఆరోపణలు వినిపిస్తున్నాయి. జగిత్యాల జిల్లాలోనే అతిపెద్ద మండలం గా పేరుగాంచిన రాయికల్,మున్సిపల్ గా ఏర్పడి ఏళ్లు గడుస్తున్న నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారనే అభిప్రాయ వ్యక్తం అవుతున్నాయి. రాయికల్ పట్టణంతోపాటు,32 గ్రామాలు కలయికతో రాయికల్ అతిపెద్ద మండలం గా పేరుగాంచింది. కానీ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడంలో మాత్రం అటు అధికారులు, ఇటు పాలకులు విఫలమయ్యారు అనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నాయి. దాదాపు 65 వేలకు పైగా జనాభా ఉండే రాయికల్ మండలం లో నిఘా వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం పట్ల ప్రజల నుండి అనేక విమర్శలు వినిపిస్తున్నాయి .రాయికల్ పట్టణంలో ఓ పక్కనేగా నేత్రాల పనిచేయకపోవడం మరోపక్క ఠానాలో సిబ్బంది కొరత నెలకొని ఉండడంతో మండలంలోని గ్రామాల్లో రాత్రి వేళల్లో గస్తీ, పట్టణంలో గస్తీ కొరవడింది. రాయికల్ పట్టణంలో వరుస దొంగతనాలు జరగడంతో లక్షల విలువ చేసే బంగారం ఆభరణాలు దొంగిలించబడడం తో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

**- ఏళ్లుగా పనిచేయని నిఘా నేత్రాలు**

రాయికల్ పోలీస్ స్టేషన్ తో పాటు,పట్టణంలోని వివిధ కూడలల్లో,గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు ఏళ్లు గడుస్తున్న పనిచేయడం లేదు. పట్టించుకోవాల్సిన పాలకులు,సంబంధిత అధికారులు వీటిపై దృష్టి సారించకపోవడంతో నిఘా నేత్రాలు ఏళ్ల నుండి నిరుపయోగంగా పడి ఉన్నాయి. దీంతో రాయికల్ పట్టణంలో గత కొన్ని నెలల నుండి వివిధ రకాల దొంగతనాలు జరుగుతున్నాయి. దొంగలను పట్టుకోవడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాయికల్ పట్టణంతో పాటు గ్రామాల్లో నిఘానేత్రాలు పనిచేయకపోవడంతో మండల వ్యాప్తంగా నిఘా వ్యవస్థ నిద్రపోతున్నదని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రాయికల్ పట్టణంతోపాటు,గ్రామాల్లో సైతం నిఘానేత్రాలు పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పదేళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరింది

(మొదటి పేజి తరువాయి)

10 సంవత్సరాల తర్వాత.. కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ బియ్యం, నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయి. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, మండల తహసిల్దార్ , ఎంపీడీవో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.100 విషయంలో తలెత్తిన వివాదం.. ఒకరి హత్య

(మొదటి పేజి తరువాయి)

ఇచ్చాడు. ఇదే సమయంలో అందరూ కలిసి వారు ఉంటున్న లేబర్ షెడ్ వద్ద మద్యం సేవించారు. సాయంత్రం నీలకంఠ అప్పుగా తీసుకున్న రూ.300 కు గాను రూ.200 తిరిగి ఇచ్చాడు. మిగతా 100 రూపాయల విషయంలో మనోజ్, నీలకంఠ ఇద్దరూ గొడవ పడగా వారిని వినోద్ మందలించాడు. రాత్రి అందరూ పడుకున్నాక నన్నే మందలిస్తావా అంటూ మద్యం మత్తులో ఉన్న మనోజ్ వినోద్ తలపై రాడ్డు తో బలంగా కొట్టి పడుకున్నట్లు సమాచారం. గురువారం ఉదయం వినోద్ అందరికీ వంట చేయాల్సి ఉండగా ఇంకా నిద్రపోతున్నాడా అని అనుకుని అతన్ని లేపారు. కానీ అప్పటికే తలపై బలమైన రక్త గాయంతో మృతి చెందినట్లు కనిపించడంతో వెంటనే మిగతా నలుగురు అతన్ని ఆసుపత్రికి తీసుకువెళ్లారు. కానీ అప్పటికే వినోద్ మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు. ఈ ఘటనపై ఎన్టీపీసీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ సస్పెన్షన్

(మొదటి పేజి తరువాయి)

అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న వి. స్వరూపను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించాల్సిన సూపర్వైజర్ కే.శశికుమారిని విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, పర్యవేక్షణ లోపం కారణంగా సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. అదేవిధంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ లోపం కారణంగా గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే, పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అంగన్వాడీ టీచర్లు, పర్యవేక్షకులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి శాంతి నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్ ను గురువారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో మధ్యాహ్న భోజనం వండే కిచెన్ ప్రదేశాన్ని తనిఖీ చేసి, పారిశుధ్యం, నీటి సరఫరా, పౌష్టికాహారం, బాలామృతం, బియ్యం తదితర సరుకుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే పిల్లల హాజరు తప్పనిసరిగా ఉండాలని, పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సూచించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 1 ఆగస్టు 2025



## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - కాంగ్రెస్‌లో పార్టీలో చేరిన మహిళలకు ఘన స్వాగతం**



**సూర్య, వేములవాడ**

వేములవాడ అర్బన్ మండల బిఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు నాగారం కనకవ్వ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో 50 మంది మహిళలతో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని నేడు సాదరంగా ఆహ్వానిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టి బలోపేతానికి కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ మహిళలకు 20వేల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.లోన్ బీమా ప్రమాద బీమా వంటి పథకాలను ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. బీసీలకు కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగిందని మహిళా తల్లులు చెప్తున్నార్నారు. కాంగ్రెస్ పార్టీ అన్నీ వర్గాల వారికి అండగా ఉం టుందని, గెలిచిన నాటి నుండి అనేక సంక్షేమ పథ కాలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, 200యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని స్పష్టం చేశారు. ప్రజా సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు

**సూర్య, ఇల్లంతకుంట**

మండల కేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రావణ బుధవారం అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృత అభిషేకం, పుష్పార్చన పూజ, వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదం పడిపూజ వంటి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీష్ పాండే, గురుస్వాములు మాట్లాడుతూ శ్రావణ మాస పూజ కార్యక్రమాలను పురస్కరించుకొని స్వామివారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం, పడిపూజ కార్యక్రమాలు నిర్వహించమని తెలిపారు. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో



ఉండాలన్నారు. సనాతన ధర్మం విలువల్ని ఆధారంగా చేసుకుని, కుటుంబ వ్యవస్థను పరిరక్షిస్తూ, భారతీయ సంస్కృతిని నిలబెట్టే దిశగా అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అందులో మనం భాగస్వామ్యం కావాలని సూచించారు. సామాజిక సమగ్రత, పరస్పర గౌరవం, ధార్మిక విలువలు కలగలిపిన కుటుంబ వ్యవస్థ - మన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. సనాతన ధర్మ మార్గాన్ని అనుసరించడం ద్వారా సమాజంలో సదాచారం, ఐక్యత, మరియు నైతిక జీవన విధానాన్ని అభివృద్ధి పరచడం లక్ష్యంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**- అయ్యప్ప దీక్ష ప్రచార మండల కమిటీ ఎన్నిక.**

అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు రాజు గురు స్వామి ఆధ్వర్యంలో మండల స్థాయి అయ్యప్ప దీక్ష ప్రచార కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీలో ప్రతినిధుల ఎంపిక సామరస్యపూర్వకంగా జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉంటామని ప్రమాణస్వీకారం చేశారు.

## ఆటో కార్మికులకు ప్రభుత్వం మొండిచేయి...

- **ఉచిత బస్సు సౌకర్యం వల్ల నష్టపోతున్న ఆటో కార్మికులు**
- **420 స్కీమ్‌లో భాగంగా ఆటో కార్మికులకు 12 వేల రూపాయలను వెంటనే చెల్లించాలి**
- **చనిపోయిన ఆటో కార్మికులకు 5 లక్షల ఎక్స్గ్రేషియాను అందించాలి**
- **చందుర్తి ఆదర్శ ఆటో యూనియన్ సభ్యుల డిమాండ్**

**సూర్య, చందుర్తి**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 420 స్కీమ్‌లో భాగంగా ఆటో కార్మికులకు 12 వేల రూపాయలను అందిస్తామని చెప్పి మొండి చేయి చూపించిందని చందుర్తి ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షులు బత్తుల కమలాకర్ అన్నారు. గురువారం చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆటో కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు కమలాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి కనీసం 12 రూపాయలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ ఉచిత



బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఆర్టీసీ ఉచిత బస్ సౌకర్యం వల్ల రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది ఆటో కార్మికులకు ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభం నుండి నేటి వరకు దాదాపుగా 50 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం కానీ, స్థానిక ఎమ్మెల్యేలు కానీ ఏ ఒక్కరు కూడా ఆటో కార్మికులను పరామర్శించకపోవడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఆటో కార్మికులకి సంవత్సరానికి రూ.12 వేల రూపాయల ఆర్థిక సహాయం కాకుండా రూ.15 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి ఆటో సంక్షేమ బోర్డు గాని, ఆటో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లాంటి సంక్షేమ పథకంలో ఆటో కార్మికులకు 10 శాతం ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. చనిపోయిన ఆటో కార్మికులకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియాను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చందుర్తి మండలం ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



మండలంలోని కిష్ట నాయక్ తండ,అల్మాస్పూర్ తండా, బుగ్గ రాజేశ్వర తండాలలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 20 లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. అలాగే గుడుంబా తయారీకి వినియోగిస్తున్న 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 20 కిలోల బెల్లం 10 కిలోల పటిక స్వాధీన పరచుకొని నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాలలో నాటు సారా కానీ తయారీకి సంబంధించిన ముడి సరుకులు కానీ ఎవరైనా కలిగి ఉన్నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ దాడులలో డిటిఎఫ్ఎస్ఐ శైలజ, సిబ్బంది రాజు, కిషోర్, మల్లేష్, వర్మ, హమీద్, సుమన్, రాకేష్‌లు పాల్గొన్నారు.

## గాలిపల్లిలో సర్కారు బడి విద్యార్థులకు టై, బెల్టులను పూర్వపు విద్యార్థులు వితరణ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని గాలి పల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 1989-90 SSC బ్యాచ్ పూర్వ విద్యార్థులు టైలు & బెల్ట్స్ వితరణ చేయగా మండల విద్యాధికారి సి హెచ్ శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులను మండల విద్యాధికారి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థులు బద్దం రవీందర్ రెడ్డి, చేరాల సుధాకర్, ఉపాధ్యాయులు బ్రహ్మచారి, స్వామి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులాల సమస్యలపై రాజ్యాంగా నిర్మాతకు వినతి పత్రం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



గురుకులాల సమస్యల పరిష్కారానికై బిఆర్ ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.రాష్ట్రంలోని గురుకులలో రోజుకో విద్యార్థికి ఫుడ్ పాయిజన్‌తో హాస్పిటల్‌లో చేరడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి దాదాపు 95 మంది విద్యార్థులు చనిపోవడం జరిగిందని గురుకులాలపై ముఖ్యమంత్రి స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు.విద్యార్థి తల్లిదండ్రులు గురుకులాలకు పంపియాలంటేనే భయపడే పరిస్థితి తీసుకు వచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.తరగతి గదిలో చదువుకునే విద్యార్థులు సమస్యలను పరిష్కరించాలంటూ నడిరోడ్డుపైకి రావడం ప్రభుత్వ పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వద్లూరి సాయికిరణ్, ముధం అనిల్ గౌడ్,ఎస్‌కె అఫ్రోజ్,హరీష్,జోయల్, శివ, రాకేష్, కృష్ణ, వంశీ, రోహిత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న స్థలములను గుర్తించిన అధికారులు

**సూర్య, బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్లా నుండి కరీంనగర్ వెళ్లే దారిలో వేములవాడ మండలం నాంపెల్లి కూడలి, రుద్రవరం, బోయిన్పల్లి మండలం ఆరెపెల్లి, కొదురుపాక కూడలి, ఆరే పల్లి వంతెన, వెంకట్రావు పల్లె వరకు ఉన్న ప్రమాదలు సంభవించే రోడ్డును తనిఖీ చేసి ప్రమాదలు జరిగే రోడ్డుపైన రంబుల్ స్ట్రిప్, స్టడ్స్ లైట్స్, సోలార్ లైట్లు అజార్డ్ మార్కర్స్ వేగనియంత్రణకు అమర్చుటకై స్థలాలను ఎంపిక చేశారు.జిల్లా రవాణాశాఖ అధికారి లక్ష్మణ్,మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్,జిల్లా రవాణా శాఖ సభ్యులు సంగీతం శ్రీనాథ్, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు,సిరిసిల్ల వేములవాడ రహదారి భవనాల అధికారులు డిప్యూటీ ఇంజనీరు శాంతయ్య, వరప్రసాద్, ఏఈఈ నవ్య, సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 1 ఆగస్టు 2025



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం కల్లెడ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముళ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులుపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఓ.పి సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, కల్లెడ పిహెచ్ సెంటర్ డాక్టర్ సౌజన్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు దేవస్థానంలో వసతుల కల్పనలో నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**- మెట్ల మార్గాన్ని సుందరికరించాలి - కోనేరు నీటిని ఎప్పటికప్పుడు మార్చాలి**
**- దుర్గంధ ప్రాంతాలను గుర్తించి బ్లీచింగ్ చేయాలి - రాత్రి వేళ లో నిద్రించే భక్తులకు సరియగు వసతులు కల్పించాలి**
**- శ్రావణ మాసం దృష్ట్యా బస్సుల సంఖ్య పెంచాలి**
**- కొడిమ్యాల మండల బిజెపి మాజీ అధ్యక్షులు, జగిత్యాల జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు అసౌకర్యములే దర్శనమిస్తున్నాయి. సామాన్య భక్తులు తమ మొక్కులు తీర్చుకోవాలంటే ఎన్నో ప్రయాసలు పడవలసి వస్తుంది. మెట్ల మార్గాన వెళ్లి స్వామి వారిని దర్శించుకోవాలని కోరుకునే భక్తులకు మెట్ల మార్గంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ మార్గము సరియైన నిర్వహణ లేక మెట్లపై చిన్న చిన్న చెట్లు.. ఇరువైపుల పొదలు పెరిగి.. చీమలు, పాములు, తేలు కనబడుతున్నాయని భక్తులు ఆందోళన చెందుతున్నారు. గతంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఈ మెట్ల మార్గం అభివృద్ధి కోసం రేకులతో చలువ పందిళ్లకు నిధుల కేటాయింపు పై హామీలు ఇచ్చిన అవి అమలుకు నోచుకోలేదు. అలాగే రోప్ వే కొరకు కూడా హామీ ఇచ్చిన దాని ఊసే లేదు. ఇక శ్రావణమాసం సందర్భంగా వచ్చే భక్తులు సౌకర్యాల లేమితో అవస్థలు పడుతున్నారు. కోనేరులో పరిశుభ్రత పాటించకపోవడం.. మరియు పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ చేయకపోవడం వల్ల దుర్గంధము దోమల వ్యాప్తి జరుగుతుంది. రాత్రి వేళలో అంజన్న సన్నిధిలో నిద్రించే వారికి వసతులు లేవు. అలాగే ఆలయ ప్రాంతంలో అధిక రేటుతో విక్రయాలు జరుగుతున్నా పట్టించుకునే వారు లేరు. ఇన్ని ఇబ్బందులకు ఎదుర్కొంటున్న సామాన్య భక్తులకు ప్రత్యేక దర్శనం పేరిటకూడా సాధారణ దర్శనంకు అసౌకర్యం కలుగుతుంది. అలాగే శ్రావణమాసం సందర్భంగా కొండపైకి మరిన్ని బస్సులు నడిపించి సౌకర్యం మెరుగుపరచాలి. ఇట్టి విషయాలను అధికారులు పరిశీలించి, పర్యవేక్షణ చేస్తూ తగు చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయ A.O.అఖీమ్ కు ఫిర్యాదు చేసినట్లు కొడిమ్యాల మండల బిజెపి మాజీ అధ్యక్షులు, జగిత్యాల జిల్లా ఆర్టిఐ అధ్యక్షులైన అక్కపెల్లి రవీందర్ తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- జిల్లా సెక్టోరల్ అధికారి సత్యనారాయణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా సెక్టోరల్ అధికారి చిప్ప సత్యనారాయణ సూచించారు. గురువారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట కార్మికులు మధ్యాహ్న భోజనం కు సంబంధించిన వంట సిలిండర్ పొయ్యి పైన మాత్రమే వండాలని అన్నారు. వంట సమయంలో శుచి శుభ్రత పాటించాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, సిఆర్‌పి పురుషోత్తం పాల్గొన్నారు.

# డిఈవోకు సమ్మె నోటీస్ ఇచ్చిన తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్


**సూర్య జగిత్యాల అర్బన్**




తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా ఇన్చార్జ్ వెన్న మహేష్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో హాఖీమ్, డిఈవో రాముకు గురువారం సమ్మె నోటీస్ అందజేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ. 10 వేల వేతనం చెల్లించాలి సమస్యలు పరిష్కరించకుంటే ఆగస్టు 6,7 తేదీల్లో జిల్లా కేంద్రాలలో నిరాహార దీక్షలు, సెప్టెంబర్ 1 నుండి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. మెను ప్రకారం వంట చేయాలని ప్రతిరోజు 2 కూరలు చేయాలని అధికారులు ఇబ్బంది పెడతా ఉన్నారు. మెను ప్రకారం ఒక్క విద్యార్థికి రూ.25లు ఇవ్వాలి లేదా గ్యాస్, కోడిగుడ్లు నిత్యావసర సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలి. అప్పుడు నాణ్యమైన భోజనం అందించగలము. కోడిగుడ్లు మార్కెట్ 7 నుండి 8 రూపాయలు ఉన్నది ప్రభుత్వం 6 రూపాయలు ఇస్తున్నది. కార్మికులు 2 రూపాల చొప్పున నష్టపోతున్నారు. కావున ఆగస్టు 6,7 తేదీల్లో జిల్లా కేంద్రాలలో నిరాహార దీక్షలు, సమస్యలు పరిష్కారం కాకుంటే సెప్టెంబర్ 1వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెలుతామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, శారద, రాధా, సరస్వతి, సంషీర్, దేవదాస్, కిరణ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రమణ తనయుని నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



హైదరాబాద్ శివారులోని హొటల్ మ్యారియట్‌లో గురువారం ఎమ్మెల్సీ ఎల్. రమణ కుమారుడి నిశ్చితార్థ వేడుక జరిగింది. ఈ వేడుక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ రమణ నివాసంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక నాయకులు ఎలగందుల చంద్ర శేఖర్, ఏసీఎస్ రాజు పలువురు కూడా వేడుకలో పాల్గొన్నారు.

# హై కోర్టు తీర్పుపై ఉపాధ్యాయుల హర్షం

**సూర్య ఎండపల్లి**



2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ గురువారం ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హై కోర్టు తీర్పుని గౌరవించి ప్రభుత్వం తక్షణమే 2003 పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, రమేష్, కరుణాకర్, శ్రీనివాస్ తిరుపతి, శ్రీదేవి, లావణ్య, ప్రణీత పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

**- మున్సిపల్ కమిషనర్ మనోహర్**

**సూర్య,రాయికల్**



ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 1 వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన మంద లావణ్య ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి, ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి, ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా, 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బి.వెంకటి, హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల, మున్సిపల్ సిబ్బంది రజాక్, గంగారెడ్డి, శేఖర్ వార్డు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ షాకీర్ సామాల్ల లత, చింతకుంట సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మ్యకల రమేష్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, బొమ్మ కంటి నవీన్, కడకుంట్ల నరేష్, బాపురపు నరసయ్య మహమ్మద్ సాబీర్ పొన్నం శ్రీకాంత్ గౌడ్, బొద్దుల శివ కుమార్ రెడ్డి గుమ్మడి సంతోష్ గోపాల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య మేడిపల్లి/భీమారం**



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో టీపీ సీసీ గల్ఫ్ కాంగ్రెస్ పార్టీ భీమారం మండల ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి గురువారం రోజు గోవిందారం గ్రామంలో లబ్ధిదారు దువ్వాస నర్సుకు 27000/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో భీమవరం మండల వైస్ ప్రెసిడెంట్ తోకల నరసయ్య, గ్రామ శాఖ ప్రెసిడెంట్ నల్లపు శేఖర్, సీని యర్ నాయకులు పుల్లూరు దేవయ్య, పేట వెంకటేష్, బింగి స్వామి, తోట అనిల్, కుంట వెంకటేష్, లింగాల తిరుపతి, పేట నరహరి, పురుమడ్ల చిరంజీవిలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 1 ఆగస్టు 2025




# ప్రీ ప్రైమరీపై ప్రభుత్వ ఫోకస్...

## - ప్రత్యేక తరగతుల నిర్వహణకు మార్గదర్శకాల విడుదల
## - జిల్లాలో 62 పాఠశాలలకు అవకాశం - ప్రవేశాలు, సిబ్బంది నియామకంపై కసరత్తు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్యపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా వెయ్యి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 'పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశ ప్రవేశపెట్టేందుకు నిర్ణయం తీసుకుంది. గతంలోనే పూర్వ ప్రాథమిక విద్యపై దృష్టి సారించిన ప్రభుత్వం కొద్దిరోజుల కిందట 210 పాఠశాలలను సైతం ఎంపిక చేశారు. ఈ జాబితాలో పెద్దపల్లి జిల్లాలోని 62 పాఠశాలలతో పాటు కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఒక పాఠశాలకు చోటు కల్పించింది. తాజాగా పాఠశాల విద్యా శాఖ 790 పాఠశాలలను ఎంపిక చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం త్వరలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యా బోధన ప్రారంభించనున్నారు.

**- జిల్లాలో 62 పాఠశాలలకు ఛాన్స్**

రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన పాఠశాలల్లో పెద్దపల్లి జిల్లా నుంచి 62 పాఠశాలలకు అవకాశం కల్పించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంలో 19, పెద్దపల్లి మండలంలో 11, రామగిరి మండలంలో 8, ఎలిగేడు మండలంలో 6,మంథని మండలంలో 4, కమాన్ పూర్, సుల్తానాబాద్, పాలకుర్తి మండలాల్లో మూడు చొప్పున, అంతర్గాం మండలంలో రెండు, కాల్వ శ్రీరాంపూర్, ధర్మారం, ముత్తారం మండలాల్లో ఒకటి చొప్పున ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేశారు.

**- వాలంటీర్ల నియామకంపై దృష్టి**

జిల్లాలో మొత్తం 62 పాఠశాలల్లో ఈ ఏడాది నుంచే ప్రీ ప్రైమరీ విద్యార్థులను చేర్చుకోనున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో చేరేందుకు అర్హతలున్న వారికి అవకాశం కల్పిస్తారు. అణగారిన వర్గాలు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ప్రాధాన్యమిస్తారు. పాఠశాలలో




జనన, నివాస ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలు అందజేయాలి. ప్రవేశ వివరాలు 'యూ డైస్' వెబ్ సైట్లో పొంద పొందపరచనున్నారు. ప్రతి పాఠశాలలో ప్రాథమిక విద్యా బోధనపై అవగాహన ఉన్న వాలంటీర్, ఆయాను నియమిస్తారు. వీరు విద్యా బోధన, సంరక్షణ బాధ్యతలు చూస్తారు. వాలంటీర్, ఆయాల ఎంపికను జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా కమిటీ చూసుకుంటుంది.

**- మార్గదర్శకాల విడుదల**

పూర్వ ప్రాథమిక విద్యా బోధనకు ప్రత్యేక తరగతుల నిర్వహణపై పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే మార్గదర్శకాలను విడుదల చేసిందని జిల్లా విద్యా శాఖాధికారి తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వాలంటీర్ల నియామకంతో పాటు ఇతర సిబ్బంది నియామక ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాలు చేపట్టనున్నారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యాబోధనకు అర్హత గల సిబ్బంది నియామకం చేయనున్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని విజయవంతం చేసే దిశగా పనిచేస్తామని విద్యాధికారి తెలిపారు.

**- ఐసీడీఎస్ సమన్వయంతో**

ప్రీ ప్రైమరీ తరగతుల పర్యవేక్షణను ఐసీడీఎస్ అధికారుల సమన్వయంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులే చూస్తారు. ఐదేళ్ల లోపు పిల్లలే ఉండడంతోపాటు ప్రీ ప్రైమరీ విద్య కావడంతో అంగన్వాడి సిబ్బంది సహకారం తీసుకొనున్నారు. ఎస్సీఈఆర్టీ కరిక్యాలం ఆధారంగా పాఠ్యాంశాలను బోధిస్తారు. వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. అలాగే ప్రీ ప్రైమరీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తారు. బడి ప్రాంగణంలో అంగన్వాడీలుంటే చిరుతిళ్లు కూడా అందిస్తారు. స్థానిక వైద్యాధికారుల సాయంతో పిల్లలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించి, వాటి రికార్డులు నిర్వహిస్తారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమం మేరకు విజయవంతం అవుతుందో వేచి చూడాల్సిందే..!

**- పిల్లలకు మెరుగైన విద్య అందుతుంది**
**ఈర్ల సమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు,**
**మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఊషన్నపల్లి**



ప్రీ ప్రైమరీ సెక్షన్ వల్ల పిల్లలకు మెరుగైన విద్య అందుతుంది. టిఎల్ఎం ఆధారిత బోధనతో పాటు, ఆటపాటల ద్వారా విద్యా బోధన చేయడం ద్వారా పిల్లల్లో అభ్యసనం అధికమవుతుంది. ప్రీ ప్రైమరీ సెక్షన్ కు కావలసిన మెటీరియల్ వస్తుంది. ఆకర్షణీయమైన తరగతి గది రూపొందుతుంది. ఆహ్లాదకర వాతావరణంలో విద్యా బోధన జరుగుతుంది కాబట్టి పిల్లలు నేర్చుకున్న అంశాలు చిరస్థాయిగా ఉండిపోతాయి. ప్రీ ప్రైమరీ సెక్షన్ పిల్లలకు ఇదొక వరం లాంటిది. ఊషన్నపల్లి పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు అనుమతి రావడం చాలా సంతోషంగా ఉంది. మాకు ప్రీ ప్రైమరీ పాఠశాల రావడం అదృష్టంగా భావిస్తున్నాం. మరింత సమయం కేటాయించి, చదువు, ఆటపాటల్లో పిల్లల్ని ఇంకా అద్భుతంగా తయారు చేస్తాం.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

2025-26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్‌లోని బేగంపేట, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి (ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశం కొరకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 8 లోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం తెలిపారు.జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి 2018 జూన్ 1 నుండి 2019 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేల లోపు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను గెజిటెడ్ అధికారిచే అటేస్టడ్ చేసిన ఆగస్టు 8 సాయంత్రం 5 గంటలలోగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఆగస్టు 10న లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు ఉంటుందని, ఇతర వివరాలకు పెద్దపెల్లి కలెక్టరేట్‌లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య ఎలిగేడు**



సుల్తాన్ పూర్‌లో ఇటీవల మృతి చెందిన అనగోని సుమన్ కుటుంబానికి ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ గర్రెపెల్లి సురేందర్, ప్రిన్సిపల్ గర్రెపెల్లి కావ్య గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం, రూ.1116లు అందజేశారు. మృతుని ఇద్దరు పిల్లలు పార్థు, శివలను గురుకుల పాఠశాలలో చేర్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేటు పాఠశాలలో వాళ్లు చదువుతున్న తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచితంగా విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్ ఇన్చార్జి గోపి పాల్గొన్నారు.

## విద్యార్థులకు వినికిడి పరికరాల పంపిణీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో ఆరోగ్య శాఖ గుర్తించిన ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న పదిమంది వినికిడి లోపం గల విద్యార్థులకు వినికిడి పరికరాలను సలీం కో ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమారి శనివారం తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో అన్న ప్రసన్న మాట్లాడుతూ శిశువు పుట్టిన నెల రోజులలో పరీక్షలు నిర్వహిస్తే వినికిడి లోపం సమస్యను గుర్తించవచ్చని అన్నారు. ఆలస్యం చేస్తే సమస్య జటిలమయ్యే అవకాశం ఉందని సూచించారు.అనంతరం ఆర్.బి.ఎస్.కె. వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రామ్ అధికారి డా. బి.కిరణ్ కుమార్, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు తరలిరావాలి

**సూర్య ఓదెల**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆగస్టు 2 శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామికి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని,తెలంగాణ ఉద్యమకారుల ఇబ్బందులను, డిమాండ్స్‌ను ఆయనకు తెలిపి ప్రభుత్వం ఆదుకోవాలని కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి ఉద్యమకారులు తరలిరావాలని ఉద్యమకారుల ఫోరం పెద్ద పల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సదాశివ్, కర్క మోహన్ రెడ్డి,కందుల అశోక్ పటేల్, అమ్ముల మల్లయ్య,మేరా శంకరయ్య,పెండం చేరాలు, జంగం కొమరయ్య, మాటూరి రాజు,బండారి చంద్రయ్య,మాటూరి అంజయ్య,తొట్ల కొమురయ్య, కర్రే లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెలరోజుల అధికారిగా "మిర్యాల"

**- జూనియర్ ఆఫీసర్‌గా పదోన్నతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ కి చెందిన ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 కార్యాలయం పీఓఏ మిర్యాల రాజిరెడ్డికి పదోన్నతి లభించింది. ఎన్ సి డబ్ల్యూఏ లో ఏ-1 గ్రేడ్ నుంచి అధికారుల ఈ-1 గ్రేడ్‌లోకి వెళ్లారు. జూనియర్ ఆఫీసర్(ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్) అధికారిగా పదోన్నతి పొందారు. 1989 సెప్టెంబర్ లో సింగరేణిలో క్లర్క్ గా చేరిన ఆయన ఆగస్టు నెలాఖరిగా రిటైర్డ్ అవుతున్నాడు. దీంతో నెల రోజుల అధికారిగా మిగిలి పోతాడు. భూపాలపల్లి పీఓఏ సుబ్రమణ్యంకు పదోన్నతి లభించగా, కొత్తగూడెం బదిలీ చేయగా వెళ్లకపోవడంతో మిర్యాల రాజిరెడ్డి కి ఈ పోస్టు దక్కింది.

**- 6 పోస్టులలో 4 పోస్టులు ఖాళీ**

సింగరేణి లో జూనియర్ ఆఫీసర్ (ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్) పోస్టులు 6 ఉండగా, ఇందులో 4 ఖాళీగా ఉన్నాయి. రెండు బ్యాక్ లాగ్ పోస్టులు, మందమర్రి ఏరియాలో పిఏఓ బుచ్చయ్య జూన్-30 న రిటైర్డ్ అవ్వడంతో మరో పోస్టు ఖాళీగా ఉంది.

## రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన గాయత్రి విద్యార్థులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

హైదరాబాద్‌లోని రాష్ట్రపతి భవన్ ను గురువారం పెద్దపెల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థులు సందర్శించారు. భవనంలో ఉన్న పండ్ల తోటలు, వాటర్ ఫాల్స్, పూల తోటలు, అందమైన గార్డెన్ ను వీక్షిస్తూ విద్యార్థులు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి భవన్ చరిత్ర, నిర్మాణశైలి, ముఖ్యమైన సదుపాయాలు, అధికారిక కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాలు గురించి అక్కడి గైడ్స్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో జాతీయ గౌరవాన్ని, ప్రజాస్వామ్య పరిరక్షణపై అవగాహనను పెంపొందించేందుకు ఒక అద్భుతమైన వేదికగా రాజ్ భవన్ సందర్శన నిలిచిందని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్శనలో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, దీపిక, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# సమర్థవంతమైన సేవలతో చిరకాల గుర్తింపు

## - పదవి విరమణ చేస్తున్న ఉద్యోగుల సేవలు స్ఫూర్తివంతం
## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జిగిత్యాల**

ఇది నిర్వహణ ఉన్న సమయంలో సమర్థవంతమైన సేవలు అందించడం ద్వారా పోలీస్ అధికారులు చిరకాల గుర్తింపును పొందుతారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ పాషాలని ఎస్పీ అశోక్ కుమార్ శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా



ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుదీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్‌మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన ఏ.ఎస్.ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ పాషాలను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్‌తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో RI కిరణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు సౌకర్యాలు కల్పించండి

**- బిజెపి నాయకుల వినతి పత్రం**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా పురవస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అధికారికి బిజెపి నాయకులు బైరెడ్డి వంశీ ఆధ్వర్యంలో ఎలగందుల గ్రామంలో గల పురాతన కోటపై గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, ఆంజనేయ స్వామి వారి దేవాలయాలను శ్రావణమాసం లో దర్శించుకునే భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు కావున ఇట్టి శ్రావణమాసంలో దర్శనాలకు వచ్చే భక్తులకు, సందర్శకులకు త్రాగు నీటికి ఇబ్బంది ఉంటుంది, కాబట్టి త్రాగునీటి సౌకర్యం, మెట్ల మార్గాన ఉన్నటువంటి గడ్డి,చెత్త, ఇతరత్రా చెట్లను తొలగించి క్రిమి కీటకాలు లేకుండా శానిటైజర్ చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బోజ్జ శివకుమార్, కటకం రంజిత్, ఇటిక్యాలవంశీ, గుండా సిద్దు, బందర్కంటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాస సందర్భంగా
## కరీంనగర్ 2 డిపో నుండి పుణ్య క్షేత్రాల సందర్శన

**సూర్య కరీంనగర్**




శ్రావణ మాస సందర్భంగా కరీం నగర్ 2 డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు, పుణ్య క్షేత్రాల సందర్శన ఒక్క రోజు టూర్ ప్యాకే జ్‌ను ప్రకటించారు. ఇందులో భాగంగా తేదీ 03.08. 2025 రోజు ఆదివారం, కరీంనగర్ బస్టాండ్ నుండి ఉదయం 4.00 గంటలకు బయలుదేరీ రామప్ప, లక్నవరం, బొగత వాటర్ ఫాల్స్, మల్లూరులోని లక్ష్మీనరసింహస్వామి దర్శనాల అనంతరం రాత్రి.21.00కు. కరీంనగర్ చేరును. ఆన్లైన్ రిజర్వేషన్ చేసుకోవాలనే వారు సర్వీస్ నెంబర్ 88260తో చేయించగలరు. ఇట్టి బస్సు పెద్దలకు రూ.1000/-గా నిర్ణ యించబడినది.మరిన్ని వివరాల కొరకు 9398658062, 73828 50708, 8978383084 సంప్రదించగలరనీ కరీంనగర్ 2 డిపో మేనేజర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పలువురి సంతాపం

**సూర్య, హుజురాబాద్**

అనారోగ్యంతో గురువారం మృతి చెందిన పలుకల మల్లమ్మ కుటుంబ సభ్యులైన డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, వీర రాఘవ రెడ్డి, రాజిరెడ్డిలకు పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సీనియర్ జర్నలిస్ట్, రచయిత ఆవునూరి సమ్మయ్య, భీమోజు సదానందం, మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకటరాజం, కొంగల రామచంద్రా రెడ్డి, వేల్పుల జాన్ వెస్లీ,పాత్రికేయులు కె. సురేష్ బాబు,మక్సూద్,చందు ఉన్నారు.

## 7న హుజురాబాద్‌కు మందకృష్ణ రాక

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 7వ తేది గురువారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ హుజురాబాద్ కు రానున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మంద రాజు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రతాప సాయి గార్డెన్ లో ఎమ్మార్పీఎస్, వికలాంగుల నాయకులతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు అందుతున్న ఆసరా పింఛన్ పెంపు కోసం ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్.బి స్టేడియంలో నిర్వహించనున్న "సింహగర్జన సభ"ను విజయవంతం చేయాలని అన్నారు. ఆగస్టు 7న హుజురాబాద్‌లో పద్మశ్రీ మంద కృష్ణ పాల్గొనే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తునికి వసంతం, మొలుగూరి అశోక్, రొంటాల రాజు, అంబాల రాజు, మిట్టపల్లి రాజేష్, ఎర్ర ఆదిత్య, దేవునూరి రవీందర్, విహెచ్పీఎస్ ఇంచార్జిలు అంతడుపుల సంపత్, వడ్డేపల్లి రమేష్, మండల అధ్యక్షులు, దివ్యాంగ సమాచారం వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ అధికారుల పదవి విరమణ మహోత్సవం

**సూర్య కరీంనగర్**



అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, రీజనల్ ఇంటలిజెన్స్ అధికారి గౌస్ బాబా మహా హ్మద్, ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ కాసర్ల మునీందర్ రెడ్డి పదవి విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సన్మాన మహోత్సవానికి హాజరైన టీఎన్జీవో, టీజిఓ నాయకులు ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టి ఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 35 సంవత్సరాలు విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి వృత్తినే దైవంగా భావించి పని చేసినారని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని.. జీవితంలో ఏదీ శాశ్వతం కాదని పేరు మాత్రమే శాశ్వతంగా ఉంటుందని ఉద్యోగులుగా వీరు చేసిన సేవలు చిరస్మరనీయంగా నిలిచిపోతాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ హుస్నాబాద్ సదానందం,ఎస్బి ఎసిపి శ్రీనివాస్, రిటైర్డ్ ఏసీబీ డిఎస్పి రమణ మూర్తి, దారం శ్రీనివాసరెడ్డితోపాటు టిజీవోల జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, గంగారపు రమేష్, మామిడి రమేష్, రాజేశ్వర రావు, బల్వీర్ సింగ్, ఇంటెలిజెన్స్ అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ బస్సు ప్రారంభించిన మంత్రి అడ్లూరి

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట్ గ్రామంలో మల్లన్నపేట, శంకర్రావుపేట, వెంగలపూర్, నందిపల్లె మీదుగా నడిచే నూతన ఆర్టీసీ బస్సును రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకులు, అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు.కార్యక్రమానికి ముందు మంత్రి మల్లన్నపేట్ గ్రామంలోని శ్రీ మల్లన్న స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో తిరు నక్షత్ర పూజలు

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మ పురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి అనుబంధ దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తిరు నక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ మహావిష్ణువు చేతిలో ప్రకాశించే శ్రీ సుదర్శన స్వామి వారి తిరునక్షత్రం (పుట్టినరోజు) సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గల సుదర్శన స్వామి వారికి సుదర్శన మూలమంత్ర హవనంతో హెూమం, హారతి, మంత్రపుష్పం ఇత్యాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, ఉప ప్రధానార్చకులు నేరెళ్ల శ్రీనివాసచార్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎదులాపురం మహేందర్, స్తంభంకాడి గణేష్, ఒజ్జల సౌజన్య నరేందర్, అర్చకులు నేరెళ్ల విజయ్, నేరెళ్ల మోహనా చారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**సూర్య వీర్నపల్లి**



ఎస్సై వేముల లక్ష్మణ్ వీర్నపల్లి మండల ఎస్సై వేముల లక్ష్మణ్ తన సిబ్బందితో కలిసి అడవిపదిర గ్రామంలో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో విశ్వసనీయ సమాచారం ఆధారంగా భూక్య సుజాత, భూక్య శివలాల్ నివాసాలపై దాడి చేయగా అక్కడ గుడుంబా పట్టుబడింది. సుమారు 150 లీటర్ల ముడిసరుకు ఇతర ముడి పదార్థాలను ధ్వంసం చేశారు. వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. హెడ్ కానిస్టే బుల్ బాబు, సిబ్బంది ఉన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో
## 1వ తరగతిలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జిగిత్యాల ప్రతినిధి**

2025-26 విద్యా సంవత్సరానికిగాను హైదరాబాద్‌లోని పబ్లిక్ స్కూల్స్ బేగంపేటలో 1 సీటు, రామంతాపూర్‌లో 1 సీటు కొరకు 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలకు అర్హత గల షెడ్యూల్డ్ కులాల బాల బాలికల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి 1 జూన్ 2018 నుండి 31 మే 2019 మధ్య జన్మించి ఉండాలన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ 1,50,000 పట్టణ ప్రాంతాల వారికి రూ 2,00,000కు మించరాదన్నారు. పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయం నుండి పొందాలని, కుల ధ్రువీకరణ పత్రం మీ సేవ ద్వారా పొందాలన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు ధరఖాస్తు వెంట జత పరచాలని వివరించారు. ధరఖాస్తు ఫారాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి ఆగష్టు 1 నుండి 8వ తేదీ వరకు పొందాలన్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసిన ధరఖాస్తు ఫారాలు సమర్పించాలని తెలిపారు. ఆగష్టు 11వ తేదీ రోజు ఉదయం 11.30 గంటలకు విద్యార్థులను లాటరీ ద్వారా ఎంపిక చేస్తామన్నారు.

# పారాక్వాట్ విక్రయంలో నిబంధనలు పాటించాల్సిందే

**- దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించాలి - వినియోగం తగ్గించేలా చర్యలు తీసుకోవాలి**

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పంటల్లో కలుపు నివారణకు ఉపయోగించే పారాక్వాట్ (గడ్డి మందు)ను విక్రయించే పెస్టిసైడ్ డీలర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ ఆధ్వర్యంలో పెస్టిసైడ్ డీలర్లు, టీఎస్ ఎంసీఈసీ సభ్యులు, డీఏపీపీ సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్, డీఏపీపీ సభ్యులు నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాకేష్, వ్యవసాయ శాఖ అధికారులతో పారాక్వాట్ మందు దుష్పరిణామాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పారాక్వాట్ పిచికారీ సమయంలోనూ జాగ్రత్తలు తీసుకోకుంటే గాలి ద్వారా రైతుల ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు దెబ్బతిని ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈ మందు మీద పడిన ప్రమాదమేనని అన్నారు.విక్రయించిన డీలర్ వద్ద తప్పనిసరిగా రైతుల వివరాలు ఉండాలని సూచించారు.రైతుల సంతకం, ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం, ఫోన్ నెంబర్ వివరాలు తీసుకోవాలన్నారు. ఈ మందు అమ్మేటప్పుడు రసీదుపై డీలర్ సంతకం, పంటలకే ఉపయోగిస్తానని రైతు సంతకం తీసుకోవాలన్నారు. అందరూ డీలర్లు తమ పరిధి ఏఈఓ, ఏవోల ఫోన్ నెంబర్లు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ఏఈఓ అనుమతి లేకుండా ప్రమాదక రమైన ఈ మందును రైతుకు అమ్మవద్దని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గత సంవత్సర కాలంలో ఈ మందును మండలాల వారీగా ఎంతమంది రైతులు వినియోగించారో వివరాలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మందుతో కలిగే దుష్పరిణామా లపై రైతు వేదిక, రైతు నేస్తం కార్యక్రమాల్లో అన్నదాతలకు అవగాహన కల్పించాలని అధికా రులకు సూచించారు.



శానిటేషన్ పనులకు ఉపయోగించే ఈ మందును విక్రయించేటప్పుడు పట్టణాల్లో కమిషనర్, పంచాయితీల్లో కార్యదర్శి సంతకం తప్పనిసరిగా ఉండాలని డీలర్లను ఆదేశించారు.పారాక్వాట్ ను చాలా చోట్ల నిషేధించారని.. ఈ మందుపై విదేశాల్లో ఆంక్షలు కూడా విధిం చారని పేర్కొన్నారు.డాక్టర్ రాజ్ కుమార్ మాట్లా డుతూ.. తెలంగాణలో పంటలో కలుపు నివార ణకు ఎక్కువగా ఈ గడ్డి మందును వినియోగి స్తున్నారని పేర్కొన్నారు. ఈ మందు పిచికారీ సమయంలో జాగ్రత్తలు తీసుకోకుంటే రైతుల ప్రాణాలకే ముప్పని పేర్కొన్నారు.ఈ గడ్డి మందు కు విరుగుడు లేదన్నారు. ఈ మందును ఇంట్లో స్టోర్ చేస్తే ప్రమాదకరమని.. చిన్న పిల్లలకు దూరం ఉంచాలని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతగా దీనిని అరికట్టేం దుకు కృషి చేయాలని కోరారు. ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి విన్నవించినట్లు పేర్కొన్నారు. సాధ్యమై నంత వరకు దీనిని విని యోగించవద్దని కోరా రు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడీఏలు శ్రీధర్, మహేష్, రాజేందర్, ప్రియదర్శిని, పెస్టిసైడ్ డీలర్ల అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా 'ఏక్ పేడ్ మా కే నామ్'

**సూర్య కరీంనగర్**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, సీబీఎస్ఈ పాఠశాలల్లో "ఏక్ పేడ్ మా కే నామ్" అనే కార్యక్రమం ప్రారంభించబడింది .ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక కరీంనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థులు తమ తల్లుల పేరు మీద మొక్కలు నాటి ప్రకృతి పట్ల తమకున్న ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాద రావు మొక్కలు నాటిన విద్యార్థులను అభినందిస్తూ వారు నాటిన ప్రతి మొక్క కూడా ఒక సజీవ జ్ఞాపకంగా నిలిచి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినింపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు,రమణ, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 17న హుజురాబాద్‌లో పంచాయతీ కార్మికుల మహా సభ

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 17న తేదిన సిఐటియు అనుబంధమైన గ్రామపంచాయతీ కార్మికుల అసోసియేషన్ 5వ మహాసభ హైదరాబాద్ లో జరుగుతుందని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. గురువారం హుజురాబాద్ లో డిపో క్రాస్ వద్ద హమాలి యూనియన్ ఆఫీసులో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా 5వ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. రానున్న రోజులలో గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రమాదవశాస్తూ మరణించిన కార్మికుల కుటుంబానికి 15 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని అన్నారు. అర్హులైన కార్మికులందరిని సహాయ కార్యదర్శిగా నియమించాలని, రిటైర్డ్ బెనిఫిట్ కింద ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగ్గిల రాములు, అడపా అరవింద్, ఆకునూరు సుధాకర్, బిక్షపతి, కొలిపాక ఎల్లయ్య, ఉమా, సరోజన, ఎడ్ల శ్రావణ్, ఉమ్మడి శ్రీకాంత్, రాజు, కవిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చొప్పదండిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటన

**సూర్య, చొప్పదండి**

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం చొప్పదండిలో పర్యటించనున్నారు.ఈ సందర్భంగా 10 తరగతి బాలికలకు సైకిళ్లను పంపిణి చేస్తారని బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తెలిపారు.

## సీనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో బాల సదన్, శిశు గృహ సంధర్శణ

**సూర్య కరీంనగర్**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాల సదన్, శిశుగ్రహాలను సందర్శించారు. చిన్నారులతో ముచ్చటిస్తూ కష్టపడి చదువుకుని ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. బాలసదన్, శిశు గృహాలలోని వంట, ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు.పిల్లలు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, పిల్లల యొక్క ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని కోరారు.అధికారుల గైరహాజర్‌పై అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పిల్లలకి పండ్లను పంపిణీ చేశారు ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా ఆదేశించారు.

## విద్యార్థులకు బడి బ్యాగు బరువు తగ్గించండి

**- మండల ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలకు దిశా నిర్దేశం**

**- మండల విద్యాధికారి ప్రభాకర్ రావు**

**సూర్య గంగాధర**



ప్రవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించే విధంగా సంబంధిత పాఠశాలల యజమాన్యాలు చర్యలు తీసుకోవాలని గంగాధర మండల విద్యాధికారి ప్రభాకర్ రావు సూచించారు. గంగాధర మండల విద్యాధికారి కార్యాలయం లో పాఠశాలల యాజన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.విద్యార్థులకు హెూమ్ వర్క్ ఇచ్చేటప్పుడు నోట్స్ తగ్గించాలన్నారు. ప్రతి విద్యార్థి అవసరం మేరకే పుస్తకాలు తెచ్చుకునేలా సంబంధిత టీచర్స్ కు దిశా నిర్దేశం చేయాలన్నారు. వీలును బట్టి పుస్తకాలు పాఠశాలలో ఉండేలా చూసుకోవాలని అన్నారు. బడి బ్యాగు అధిక బరువు వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయాన్నారు. తద్వారా ఆబ్సెంటీస్ అవుతారన్నారు. పిల్లల చదువుపై ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. పాఠశాలల వారీగా బడి బ్యాగు బరువు తగ్గించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు.

## ఘన సన్మానం...

**సూర్య తిమ్మాపూర్**



శ్రీ రాజరాజేశ్వర పురుషుల పొదుపు సంఘం, పోరండ్ల ఆధ్వర్యంలో పోరండ్ల సంఘం ఘనకులు కోమటిరెడ్డి ఆదిరెడ్డి ఈ రోజు ఉద్యోగ విరమణ గావిస్తూనందున సమితి అధ్యక్షులు, సమితి ఘనకులు, ఇతర సంఘాల ఘనకులు శాలువాతో ఘనంగా సత్కరించి వారి అభినందనలు చిరస్మరణీయంగా ఉంటాయని తెలియచేసారు.

## శ్రావణ మాస సందర్భంగా ఒక్క రోజు పుణ్య క్షేత్రాల టూర్ ప్యాకేజ్

**సూర్య కరీంనగర్**

శ్రావణ మాస సందర్భంగా కరీంనగర్ 1, డిపో సూపర్ లగ్జరీ బస్సు,ఒక్క రోజు పుణ్య క్షేత్రాల టూర్ ప్యాకేజ్ ప్రకటించింది.ఇందులో భాగంగా తేదీ 03.08.2025 రోజు ఆదివారం, కరీంనగర్ బస్టాండ్ నుండి ఉదయం 4.00 గంటలకు బయలుదేరీ ఏడు పాయలు, యాదగిరిగుట్ట, స్వర్ణగిరి, దర్శనల అనంతరం రాత్రి కరీంనగర్ చేరును. ఇట్టి బస్సు పెద్దలకు రూ.1000/-గా నిర్ణయించబడినది.మరిన్ని వివరాల కొరకు 99592 25920,80746 90491,73828 49352 సంప్రదించగలనీ కరీంనగర్ 1డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బీజేపీ బురదజల్లే రాజకీయాలు మానుకోవాలి

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబీ) పనుల ఆలస్యంపై బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలు నిరాధారమైనవని, బురదజల్లే రాజకీయాలు మానుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఇటీవల పనుల పురోగతిని పరిశీలించిన ఆయన అక్కడే మీడియాతో మాట్లాడారు."రైల్వే శాఖ నుండి స్ట్రక్చరల్ డిజైన్, డ్రాయింగ్స్ ఇటీవల మార్చి వరకు పూర్తి కాకపోవడమే ప్రధాన కారణం. ఈ ఆలస్యానికి బాధ్యత కేంద్రంలోని శాఖలదే. అయితే, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ నిరంతరం రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేస్తోంది," అని నరేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆనాడు ఆర్వోబీ ప్రారంభోత్సవానికి బీజేపీ, బీఆర్ఎస్ నేతలు పోటాపోటీగా శంఖుస్థాపనకు హాజరయ్యారనీ, ఇప్పుడు అదే బీఆర్ఎస్ నేత బీజేపీ ముసుగు వేసుకొని ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటని అన్నారు.కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెరవెనుక నుండి డైవర్షన్ రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేయడమే కాక, అభివృద్ధిని అడ్డుకుంటున్నారని నరేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గొట్టు ముక్కుల కాంతమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుమరుడు గొట్టు ముక్కుల రాజిరెడ్డిని గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి పరామర్శించి కాంతమ్మ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల తిరుపతి, మాజీ వార్డ్ సభ్యులు ఉయ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇళ్లల్లో
# పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**- మౌలిక సౌకర్యాలన్నీ కల్పించాలి - విధుల్లో అధికారులు అలసత్వం వహించవద్దు**
**- పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**- చింతకుంట డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కొత్తపల్లి మండలం చింతకుంట లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు.. అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. వాటిని అన్ని విధాలుగా రెడీ చేయాలని పేర్కొన్నారు. గురువారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసు కున్నారు ఇందుకు గల కారణాలపై ఆరా తీశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇంకా ఏమేమి పనులు పెండింగ్లో ఉన్నాయని వాకబు చేశారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పూర్తి చేయాలనీ, డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు అన్ని హంగులు కల్పించి రెడీ చేయాలని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ లకు ఎక్కడా ఏమి అవసరం ఉన్నా



వాటి పనులు చేపట్టాలనీ, ఇందులో ఉదాసీనంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. ఇందుకు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి అధికారులకు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దాదాపు 660 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, ఇందులో పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏర్పాటు చేయని చోట తలుపులు..ఫ్లోరింగ్ నిర్మాణం.. విద్యుత్ వైరింగ్.. గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ, ఇంకేమైనా పనులు ఉన్నా వాటిని చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పనులకు సంబంధించిన అంశంపై తాము సహకరిస్తామనీ, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సకల వసతులు కల్పించి, అన్ని హంగులతో రెడీ చేయాలని ఆదేశించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పనులపై మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పనులు పెండింగ్లో పెట్టడానికి గల కారణాలు.. ఏమేం పనులు చేపట్టాలి.. ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుంది. ఎంత నిధుల అవసరం వుతాయి.. అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దనీ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలనీ అలసత్వం వహించవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్. ఆర్ అండ్ బి ఈఈ నరసింహా చారి పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.గురువారం ధర్మపురి నియోజకవర్గంలోని బుగ్గారం మండలంలో పోచమ్మ ఫంక్షన్ హాల్ లో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. అదే విధంగా21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర



ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ.. లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత.. కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ బియ్యం, నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయి. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సుధన్, బీసీ వెల్ఫేర్ అధికారి సునీత, డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, మండల తహసిల్దార్ , ఎంపీడీవో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టదారుల వివరాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలి

**- రాష్ట్ర సిసిఎల్ఏ..కమిషనర్ లోకేష్ కుమార్ - సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు పహాణీలోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని రాష్ట్ర సిసిఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమ ంతులు ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన రీ-సర్వే పై గురువారం రాష్ట్ర సిసిఎల్ఏ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), బీ ఎస్ లత, ఆర్డీవో మధుసూదన్, ఏడి ఎస్ %డ% ఎల్ ఆర్ ఎస్ బీర్పూర్




తహసీల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులకు పలు, సూచనలు సలహాలు అందజేశారు. బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద (రీ-సర్వే)కు సంబంధించి తీసుకున్నామని తెలిపారు. రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు పహాణీలోని వివరాలు ఎంక్వైరీ చేసి 2 రోజుల్లో రిపోర్ట్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ సర్వే సిబ్బందికి ఫీల్డ్ వెళ్ళి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం వహించినా అధికారులదే పూర్తి బాధ్యత అని ఇందుకు బాధ్యతయుతంగా పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహించినట్టు తెలిస్తే చర్యలు తప్పవని కమిషనర్ పేర్కొన్నారు.

# గ్రామాల్లో దోమల మందు పిచికారికి "పాగింగ్" కసరత్తు

**- సూర్య దినపత్రిక కథనానికి స్పందన**

**సూర్య శాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు మురికి కాలువల్లో చెత్తాచెదారం చేరి దోమలు విజృంభిస్తున్నాయని గ్రామాల్లో దోమల మందు పిచికారి "పాగింగ్" చేపట్టారా అని గురువారం సూర్య దినపత్రికలో వార్త కథనం ప్రచురితమైంది. అందుకు స్పందించిన అధికారులు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో దోమల మందు పిచికారి కి ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా నిరుపయోగంగా ఉన్న యంత్రాలకు వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. గురువారం వార్త కథనానికి స్పందించిన ఎంపీడీవో పూర్ణచందర్ రావు, ఎంపీఓ ఆరిఫ్ లు మండలంలోని కునారం గ్రామంలో దోమల మందు పిచికారి చేయాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పంపించిన రెండు పాగింగ్ యంత్రాల ద్వారా గ్రామాల్లో కనీసం 15 రోజులకు ఒకసారి దోమల మందు పిచికారి చేయాలని కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు.

సూర్య ఎఫెక్ట్




# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ

**- పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**
**- కరీంనగర్లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి గురువారం (జూలై 31, 2025) నాడు పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఘనంగా సన్మానించారు.పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేసిన డి. రాజేందర్ (40 సంవత్సరాలు), జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా పనిచేసిన ఎం. వెంకటేశ్వర్లు (36 సంవత్సరాలు), ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా పనిచేసిన కె. దామోదర్ రావు (40 సంవత్సరాలు), రూరల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా పనిచేసిన ఈ. గోపాల్ రెడ్డి (36 సంవత్సరాలు), రూరల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా పనిచేసిన వై. చంద్రమౌళి (36 సంవత్సరాలు), ఇల్లందకుంట పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా పనిచేసిన ఎం. మల్లయ్య (42 సంవత్సరాలు), మరియు సాయుధ దళ విభాగంలో ఏఆర్ ఎస్సైగా పనిచేసిన ఎం. మహేందర్ రెడ్డి (41 సంవత ్సరాలు) ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం, పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలు సాధ్యం

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
## - దమ్మన్నపేట లో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ఆన్ లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**సూర్య గంభీరావుపేట**

విద్య ద్వారా మాత్రమే ఉన్నత లక్ష్యాలు సాధ్యం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట, గ్రామంలోనీ తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, విద్య ద్వారా మాత్రమే ఉన్నత లక్ష్యాలు సాధిస్తామని అన్నారు. పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు జాతీయ స్థాయి పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుం దని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

**- కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేం దుకు కలెక్టర్ ప్రత్యేక చొరువ చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, మండల విద్యాధికారి సంటి గంగారాం తాసిల్దార్ మారుతీ రెడ్డి ఎంపీడీవో రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని ఐవిఎఫ్ కేంద్రాల తనిఖీ

**సూర్య కరీంనగర్**

ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ స్పెషల్ డ్రైవ్ టీం సభ్యులతో కలిసి కరీంనగర్ పట్టణంలోని ఐ వి ఎఫ్ కేంద్రాలను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ కేంద్రాలలోని అల్ట్రా సౌండ్ యంత్రాల పనితీరు వారు నిర్వహించే రిజిస్టర్లు, పేషెంట్ అనుమతి పత్రాలు, మరియు కేస్ రికార్డ్స్, సంబంధిత డాక్యుమెంట్స్, ఫామ్ (%ఖీ%) పత్రాలు అన్ని తనిఖీ చేయడం జరిగింది. గర్భస్థపూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ(లింగ ఎంపిక నిషేధ చట్టం) చట్టము1994, నిబంధనలు 1996, మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ చట్టం, అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నిక్స్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారము చర్యలు



తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీ సమయంలో ప్రత్యేక వైద్య నిపుణులైన గైనకాలజిస్టు, ఆండ్రాలజిస్టులు, ఎమ్బ్రియాలజిస్టులు ఇతర క్వాలిఫైడ్ స్పెషలిస్టులు, అనస్తీసియా డాక్టర్లు, కౌన్సిలర్స్, డైరెక్టర్స్ ల ఒరిజినల్ సర్టిఫికెట్స్, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ను వెరిఫై చేయడం జరిగింది. (%ూా=ు%) ఏఆర్టి ఎక్విప్మెంట్ మైక్రోస్కోప్స్ , ఇంకుబేటర్, లామినార్ ఎయిర్ ఫ్లో యూనిట్స్, సెంట్రిఫ్యూజ్ మిషన్స్, క్రయో ఫ్రిజర్వేషన్ పరికరాలు, అండాల ఆస్పిరేషన్ పంప్స్, అనెస్తీసియా రీసె స్టేషన్స్ ట్రాలీలు తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయన్నారు. తర్వాత బస్తీ దావఖాన తీగలగుట్టపల్లిని సందర్శించి అందులో పలు రికార్డులు అవుట్ పేషెంట్ రిజిస్టర్, రక్తపోటు, షుగర్ వ్యాధి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సీజన్లో వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఫీవర్ సర్వే యాక్షన్ ప్లాన్ ప్రకారము నిర్వహించాలని జ్వరపీడితులను గుర్తించి వెంటనే చికిత్స చేయాలని ఆదేశించారు. ఈ తనఖి కార్యక్రమంలో పిఓ ఎంహెచ్ఎన్, పిఓ పిసీపీఎన్డిటి డాక్టర్ సనజవేరియా, సఖి కన్సల్టెంట్ లక్ష్మి, ఎన్జీవో పద్మపాని, పోలీస్ అధికారి విజయమణి, డాటా ఎంట్రీ రమేష్, సూపర్వైజర్ సయ్యద్ సాబీర్ పాల్గొన్నారు.

# కోరుట్ల కోర్టు జడ్జి,ఏపీపీ లకు ఘన సన్మానం

**సూర్య కోరుట్ల టౌన్**

కొరుట్ల బార్ అసోసియేషన్ చరిత్రలో మరొక అద్భుత ఘట్టం నమోదైంది. తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘం ఎన్నికలు ఇటీవల హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడగా ,కోరుట్ల కోర్టు ఇంచార్జి జడ్జి నారం అరుణ్ కుమార్ భారీ మెజారిటీతో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గెలుపొందారు. అదే విదంగా తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ల సంఘం ఎన్నికల్లో కోరుట్ల కోర్టు ఇంచార్జి ఏపీపీ ప్రణయ్ జాయింట్ సెక్రటరీగా గెలుపొందారు. వారి ఇరువురి విజయాలు కోరుట్ల న్యాయవాద కుటుంబానికి మరొక గౌరవాన్ని తెచ్చిపెట్టాయి అని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇరువురు అధికారులను ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నారం అరుణ్ కుమార్ మాట్లాడుతూ "న్యాయవ్యవస్థ పట్ల నాలో ఉన్న



నిబద్ధతను గుర్తించి అప్పజెప్పిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటుగా,న్యాయసేవల అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్,ఖజానాదారు ప్రేమ్,స్పోర్ట్స్ సెక్రటరీ సుతారి నవీన్ కుమార్,సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కడకుంట్ల సదాశివరాజు,గోనే సదానంద్ నేత, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఊరడి నరేందర్, లైబ్రరీ సెక్రటరీ మరిపల్లి గంగాధర్ సీనియర్ న్యాయవాదులు ముబీన్ పాషా,బోయిని సత్యనారాయణ,తోకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో భక్తుల సహకారంతో వసతి గృహం ఏర్పాటు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని పురాతన శివాలయం ఆవరణలో గురువారం శివసేవకుల ఆధ్వర్యంలో దాతలు సామల్ల రాజకిరణ్-సునీత,సామల్ల రాజ్ చరణ్-మేఘన, సామల్ల రాజ్ కరణ్ ల సహకారంతో లక్ష రూపాయల వ్యయంతో భక్తుల కోసం వసతి గృహా నిర్మాణానికి భూమిపూజ చేశారు. దూర ప్రాంత భక్తులు బస చేయడానికి ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా, దాతల సహకారంతో వసతి గృహ నిర్మాణం చేపట్టినట్టు శివసేవకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.



# కొలిమికుంట కార్యదర్శి లీలా దేవికి ఘన సన్మానం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం కొలిమికుంట సెక్రటరీగా పనిచేసి పదవి విరమణ పొందిన పిన్నింటి లీలాదేవిని తాజా మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా శాలువాతో సన్మానించి మెమెంటో అందచేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా కొలిమికుంట కార్యదర్శి గా ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఇరువై రెండు సంవత్సరాలు గా వివిధ గ్రామాల్లో పనిచేసి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని, శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, మాజీ సర్పంచ్లు నేరుమట్ల మల్లేశం, చొక్కల్ల కనకయ్య,తాజా మాజీ ఉప సర్పంచ్ సత్తు తిరుపతి, నాయకులు సత్తు శ్రీనివాస్, సత్తు నర్సయ్యా, చొక్కాల ఆశాలు, మల్యాల మహేందర్,ఆవుల రమేష్, పెరుమండ్ల వెంకట్రాజం, ఆకుల సురేష్, సత్తు పరిశరాములు, సత్తు తిరుపతి, పోగుల రమేష్,తుమ్మ ప్రశాంత్, చొక్కాల కన్నయ్య, చొక్కాల తిరుపతి, పొత్తూరి తిరుపతి, వల్లూరి శంకర్, బట్యూరి తిరుపతి,రవి గ్రామ పంచాయతీ సిబ్బంది హరీష్,రాజమౌళి ,శ్రీను,మదునయ్య పాల్గొన్నారు.

# భేటీ బచావో బేటి పడావో పై అవగాహన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల్ రూరల్ మండలం సంగంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం వారు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అంకురం కార్యక్రమం గురువారం నిర్వహించారు ఈ సందర్భంగ్గా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. లింగ సమానత్వం, లింగ వివక్షత, మగ పిల్లలకి లింగ సమానత్వం ప్రాముఖ్యత, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల, మానసిక ఆరోగ్యం , చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి అనేదాన్ని గురించి భేటీ బచావో భేటీ పడావో, గురించి వివరించడం జరిగింది. సఖి మహిళ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 గురించి వివరించడం జరిగింది. షి టీమ్ నెంబర్ గురించి,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రవీందర్, జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం ,జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,గౌతమి, షి టీమ్ మెంబర్ మంజుల, తేజస్ ఫౌండేషన్ మెంబర్ రాధ , విద్యార్థులు, పాల్గొనడం జరిగింది.



# టిడబ్ల్యూజెఎఫ్ కార్యవర్గానికి ఆత్మీయ సన్మానం

**సూర్య జగిత్యాల**



భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బిఎల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్యం, జున్ను రాజేందర్ లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేక సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉన్నారని ప్రశంసించారు. ఎటువంటి జీతభత్యాలు తీసుకోకుండా సామాజిక సేవలో తమ జీవితాలను కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అన్నివేళలా, అన్ని విధాల సహకారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ద్యావర సంజీవరాజు, ఎం. రవీందర్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేణికుంట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాగం రమేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, పిప్పరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి, సంయుక్త కార్యదర్శి లు అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు వేముల కృష్ణ, ఎండి ఆజం, చింతా రోజా, గోపాడి నరేందర్ రావు, కొప్పుల శ్రీధర్, బాస మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ నుండి కిన్నెర మల్లవ్వ సస్పెండ్.

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని పద్మ నగర్‌కు చెందిన కిన్నెర మల్లవ్వను సంవత్సరం పాటు సిపిఐ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా ఆహ్వానిత కార్యవర్గ సభ్యురాలుగా, భారత జాతీయ మహిళా సమాఖ్య. ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ. జిల్లా అధ్యక్షురాలుగా పనిచేస్తున్న కిన్నెర మల్లవ్వ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందనే ఆరోపణలు రావడంతో విచారణ కమిటీ వేయడం జరిగిందని, కమిటీ విచారణ చేసి జిల్లా పార్టీకి అందించడంతో రిపోర్ట్ ను కార్యవర్గ సమావేశంలో చర్చించి సభ్యుల ఏకాభిప్రాయం మేరకు మల్లవ్వ ను సంవత్సరం పాటు సిపిఐ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటి నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు మల్లవ్వ ను పార్టీ నాయకురాలిగా గుర్తించ వద్దని పార్టీ శ్రేణులకు శ్రీనివాస్ సూచించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కృతిమ చెయ్యి అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



లయన్స్ క్లబ్ ఆఫ్-సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో మంథనికి చెందిన సయ్యద్ హుస్సేన్ కు కృతిమ చెయ్యి ను అమర్చడం జరిగింది. అనంతరం క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సయ్యద్ హుస్సేన్ కు ప్రమాదవశాత్తు జరిగిన యాక్సిడెంట్ లో తన కుడి చేతిని తొలగించడం జరిగింది. లయన్స్ క్లబ్ ద్వారా కృతిమ చెయ్యి ను అమరుస్తారని విషయం తెలుసుకొని తమ మిత్రుడు గుండం సురేష్ ద్వారా మా లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య యాదవ్ దృష్టికి తీసుకురాగా వెంటనే లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని చెందిన పాస్ట్ జోనల్ చైర్మన్ రాజేందర్ ని సంప్రదించి సయ్యద్ హుస్సేన్ వివరాలు, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించి సహాయం చేయాలని కోరగా వారు వెంటనే సానుకూలంగా స్పందించి నెల క్రితం చేతి కొలతలు తీసుకుని తయారుచేసి ఈరోజు ఉచితంగా కృతిమ చెయ్యి ను అమర్చడం జరిగిందని తెలిపారు. దీనిలో ముఖ్య పాత్ర పోషించిన లయన్స్ పాస్ట్ జోనల్ చైర్మన్ రాజేందర్ , డాక్టర్ శరణ్య యాదవ్ లకు ధన్యవాదములు తెలుపుతూ లయన్స్ క్లబ్ ఎప్పుడు పెద ప్రజలకు సహాయం చేయడానికి ముందుంటుందని తెలిపారు. ఇంకా ఎవరైనా కృతిమ కాలు, చెయ్యి అవసరం ఉన్న వారు మమ్ములను సంప్రదించాలని తెలిపారు. సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ నా యొక్క పరిస్థితి అర్థం చేసుకుని నాకు ఉచితంగా కృతిమ చెయ్యి అమర్చడానికి సహాయం చేసిన డాక్టర్ శరణ్య యాదవ్ కి, రాజేందర్ కి, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వైద్య నిపుణురాలు లయన్స్ డాక్టర్ శరణ్య యాదవ్, లయన్స్ మేకల మారుతి యాదవ్, గుండం సురేష్, బాలరాజు యాదవ్, పాల్గొన్నారు.

## లైసెన్స్ లేక ధాన్యం కొనుగోలు చేసే 39 మిల్లులకు షోకాజు నోటీసులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్‌జి వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలో లైసెన్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసే 39 సీడ్ , పోరా బాయిల్డ్, రైస్ మిల్లులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి అశోక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.... హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న హుజురాబాద్, భీమదేవరపల్లి ఎల్కతుర్తి కేశవపట్నం మండలాలలోని వివిధ మిల్లులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని అన్నారు. సీఎంఆర్ చేసే మిల్స్ కాని, సీడ్ మిల్స్ కాని ధాన్యం మిల్స్ కాని వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసే ఏ వ్యాపారి అయినా సెక్షన్ 7(1) ప్రకారం లైసెన్సు తీసుకొని వ్యాపారం చేయాలని ఆయన అన్నారు. లైసెన్స్ లేని వ్యాపారం చేసే మిల్లులపై మార్కెట్ చట్ట%శీ% ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మార్కెట్ చట్ట%శీ% 7(1) ప్రకారం ప్రోసెసింగ్ చేసిన తప్పకుండా మార్కెట్ లైసెన్సు తీసుకోవాలని ఆయన సూచించారు. షోకాజు నోటీసులు అందిన మిల్లుల యజమానులు వెంటనే లైసెన్స్ తీసుకోవాలని లేని పక్షంలో చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగు తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది గౌసోద్దీన్, తిరుపతి ప్రభాకర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా రుక్మాపూర్-ఫకీర్ పేట్ రోడ్డు

**- పట్టించుకోని పాలకులు, అధికారులు**

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ – ఫకీర్ పేట్ గ్రామాల మధ్య ఉన్న లింక్ రోడ్డు అధ్వానంగా తయారు అయింది. రోడ్డు మొత్తం గుంతలు, బొందలతో బురద మయం అయింది. రుక్మాపూర్, ఫకీర్ పేట్, జూబిలీ, చామనపెల్లి, చాకుంట గ్రామాల ప్రజలు, రైతులు నిత్యం ఈ రోడ్డు గుండానే ప్రయాణిస్తూ ఉంటారు. చొప్పదండి పట్టణానికి గాని కరీంనగర్ – రాయపట్నం హైవే కు రావడానికి గాని ఈ రోడ్డు అనుకూలంగా ఉంటుంది. పాలకులు, అధికారులు ఎవరూ ఈ రోడ్డును పట్టించుకోక పోగ ఇటీవల వర్షాలకు మరింత దెబ్బ తింది. బైక్ పై వెళ్లే వారికి సర్కస్ ఫీట్లు తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి వెంటనే సీసీ రోడ్డు వేయాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా కొడిమ్యాల లో బోర్ ఏర్పాటు

**- బోర్ నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్ర సహాయ మంత్రికి కృతజ్ఞతలు**

**- తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత నర్సింహారెడ్డి**

**సూర్య కొడిమ్యాల**



ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా కొడిమ్యాల మండల కేంద్రం లో ఎస్సీ కాలనీ లో త్రాగు నీటి కొరత తీర్చడానికి గురువారం రోజున బోర్ తవ్వకం చేపట్టగా నీరు పుష్కళంగా రావడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం బోర్ నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమం లో నరేష్, కొండ య్య, మార్గం చిరంజీవి, అనిల్, అంజి, కాలనీ వాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్లు మంజూరు..

**- ఎంపీ నిధుల నుండిరూ. 4 లక్షల నిధులు**

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**

తాగునీటి సమస్య పరిష్కారానికి మండల కేంద్రానికి రెండు బోర్లు మంజూరయ్యాయని బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ తెలిపారు. మండల కేంద్రంలో తాగునీటి సమస్య ఉన్నదని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఏంపి నిధుల నుండి రెండు బోర్లు కోసం రూ. 4 లక్షల నిధులు మంజూరి కావడంతో, గురువారం బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ స్థానిక నాయకులతో కలిసి రెండు బోర్లు వేయించారు. ఎంపీ నిధులు మంజూరు కి కృషిచేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ గడ్డమీద ప్రసాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్ నాయకులు గంట అశోక్ నాగరాజు గౌడ్ పత్తి స్వామి రాజ్ సత్యనారాయణ కృష్ణకాంత్ యాదవ్ దేవేందర్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## పోరుమల్ల లో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య మేడిపల్లి**



మండలంలోని పోరుమల్ల గ్రామం లో గురువారం రోజు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల ప్రాముఖ్యత గురించి, ప్రభుత్వం షెడ్యూల్ కులాలకు, విద్యార్థులకు అందించే స్కీముల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి మునిందర్, ఆర్ ఐ ప్రవీణ్ కుమార్, కార్యదర్శి ప్రశాంత్, ఏ ఎస్ డబ్ల్యు శ్రీనివాస్, కానిస్టేబుల్ ఎం సత్తయ్య, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం గత నెల కిందట నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా మీ సేవా సర్టిఫికెట్లను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్లను ప్రజలకు అందించవలసిందిగా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట గొల్లపల్లి మండల తహసిల్దార్ పరంధన్ , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాల పై సమీక్షా సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గని సంక్షేమాధికారి తో పాటు ఏరియా పర్సనల్ విభాగం అధికారులతో సంక్షేమ కార్యక్ర్ మాలపై గురువారం జి.యం. కార్యాలయ ంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా ముందుగా గని సంక్షేమాధికారి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పన, పదోన్నతులు, క్రమశిక్షణా చర్యలు, గైర్హాజరు ఉద్యోగుల వివరాలు మొదలగు అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు అందించారు. తదుపరి జీఎం కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమానికి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పనలో జాప్యం కాకుండా చూడాలన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగులకు అమలు చేస్తున్న వైద్యసేవల పథకానికి సంబంధించి విశ్రాంత ఉద్యోగులకు అవగాహన కల్పించి దరఖాస్తులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల సంక్షేమాధికారులు అంకిత భావంతో పని చేయాలని కోరారు. గ్రాట్యుటీ, సి.ఎం.పి.ఎఫ్. నామినేషన్ పత్రాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఉద్యోగుల సర్వీసు విషయాలకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ సమావేశంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపీఎం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓలు పి.రాజేశం, ఎల్.రవిచంద్ర, సంక్షేమ అధికారి మధు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జీవో నెం.282 ను రద్దు చేయాలి.

## -రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ సిసిడబ్ల్యూయు (ఐఎఫ్టీయూ)బి.అశోక్

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జీవో నెం.282 ను రద్దు చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ సిసిడబ్ల్యూయు (ఐఎఫ్టీయూ)బి .అశోక్ డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( ఐఎఫ్టీయూ) ఆర్జీ-2 డివిజన్ పరిధిలో 8వ కాలనీ లోని బంగ్లాస్ ఏరియా జోన్-1 లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జి.వో నెం.282 ను వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాలు, స్థాపనల చట్టం, 1988 లోని సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంటల పనిదినాన్ని 10 గం.లకు పెంచుతూ జూలై 5న జి.వో. 282 విడుదల చేసి, 10 గంటల పనిదినాన్ని చట్టబద్ధం చేసిందని,ఈ జి.వో పెట్టుబడిదారులు, కార్పోరేట్ల సంస్థల ప్రయోజనాలు, లాభాల కోసమే




ఉద్దేశించబడిందన్నారు. ఈ జీ.వో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడి గురవుతారని అన్నారు.ఈ జీవో లో కార్మికుల రోజువారి పని గంటలను 8 గం.ల నుండి 10గం.లకు పెంచిందన్నారు. వారంలో 48 గం.ల పని దినం మించరాదని పేర్కొన్నదని, అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలు మించకుండా ఉండాలని తెలిపిందన్నారు. ఈ జి.వో పల్ల సులభతర వ్యాపారంకు దోహదపడ ుతుందన్నారు. ప్రభుత్వం చెబుతోందని, ఇది పెట్టుబడిదారులకు,కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్నది తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకుర్చదనీ అన్నారు. కార్మిక రంగంలో సంస్కరణలు అమలు పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటికే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు ఉవ్విళ్ళూరుతున్న సందర్భంలో ఆ లేబర్ కోడ్లో ప్రతిపాదించిన 10 గంటల పనిదినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జి.వో.282 రూపంలో ముందుకు తీసుకురావడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు. జూలై-09 దేశ వ్యాపిత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను మరింత రెచ్చగొట్టే విధంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జీ.వో నెం.282 తీసుకువచ్చి 8 గంటల పని 10 గంటలకు పెంచడం దుర్మార్గమైన వైఖరి అని వెంటనే జీవో నెం.282 ను వెనక్కి తీసుకుని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య కార్యాచరణకు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ సమావేశం యూనియన్ డివిజన్ నాయకులు సిహెచ్ దుర్గేష్ అధ్యక్షతన నిర్వహించగా ఎస్ సిసి డబ్ల్యూ యు (ఐ ఎఫ్ టి యు) నాయకులు దుర్గం బాబు, ఏ.రాజబాబు, చంద్రగిరి శంకరమ్మ సుభద్ర తెలుగు లక్ష్మి, నాగేష్, రాజయ్య ,సమ్మయ్య, పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ పొందిన వారిని కుటుంబ సభ్యులు గౌరవంగా చూసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ

**సూర్య-గోదావరిఖని:**

ప్రభుత్వ సర్వీసులో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన వారిని వారి కుటుంబ సభ్యులు గౌరవంగా చూసుకోవాలని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ కోరారు. ఈ మేరకు గురువారం రామగుండం నగరపాలక సంస్థ లో పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన ఆవునూరి మల్లయ్య, రేణికుంట్ల పోచయ్య, కుమ్మరి రాయపోషమ్మ కు నగరపాలక సంస్థ కార్యాలయంలో పూల మాలలు, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ పదవీ విరమణ తరువాత ఆర్థిక ఇబ్బందులు పడకుండా సంబంధిత ప్రొసీడింగ్స్ ఉద్యోగ విరమణ రోజే అందించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందేవారికి అదే రోజు గ్రాట్యుటీతో పాటు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కూడా అందజేస్తామని చెప్పారు. సుదీర్ఘ కాలం నిర్వహించిన విధులకు ఒక్కసారిగా దూరం కావడం బాధగా ఉన్నప్పటికీ సర్దుకొని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీహరి, డిఈ జమీల్, ఎఇ మీర్, ఆర్ఓ ఆంజనేయులు, అకౌంట్స్ ఆఫీసర్ రాజు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ఐ శంకర్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగభూషణం, అకౌంటెంట్ లు రాజ్ కుమార్, రవి తేజ తదితరులతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలో చోరీ

### - 2లక్షల నగదు, తులం నరా బంగారం చోరీ

**సూర్య రాయికల్**



రాయికల్ పట్టణంలోని మహేశ్వరి థియేటర్ వీధిలో గల మోర శంకర్ ఇంట్లో గుర్తు తెలియని దుండగులు బుధవారం మధ్యాహ్నం నుండి రాత్రి సమయంలో చొరబడి బంగారు ఆభరణాలు, నగదును దోచుకెళ్లినట్లు బాధితుడు శంకర్, పోలీసులు తెలిపారు. బాధితుడు శంకర్ తన బంధువుల వివాహ నిమిత్తం బుధవారం మధ్యాహ్నం మండలంలోని కిష్టంపేట గ్రామానికి వెళ్లి రాత్రి 12 గంటల ప్రాంతంలో ఇంటికి రాగ,శంకర్ వచ్చే సమయానికి ఇంటి తలుపులు తెరిచి ఉండి,ఇంట్లోని సామాను చిందరవందరగా పడేసి ఉండడంతో శంకర్ స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు.దీంతో స్థానిక ఎస్సై సుధీర్ రావు గురువారం సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించి జగిత్యాల రూరల్ సేవకి సమాచారం అందజేశారు. దీంతో జగిత్యాల రూరల్ సీఐ సంఘటన స్థలానికి చేరుకొని, పరిసరాలను పరిశీలించి బాధితుల నుండి వివరాలు సేకరించారు.ఎస్సై వివరాల ప్రకారం శంకర్ ఇంట్లో నిలువ ఉన్న రెండు లక్షల రూపాయలు,తులం నరా బంగారం దుండగులు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## రాజన్న సేవలో ఎస్పి మహేష్ బి గితే

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా రాజన్న సన్నిధిలోకి ఎస్పి రాగానే, ఆలయ అర్చకులు, వేద పండితులు ఎస్పీకి వేదమంత్రాలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనాలు అందించారు. ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని ఎస్పీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ గారు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మా బిల్లులు ఇప్పించండి మహాప్రభో

### - నాలుగేళ్ల క్రితం పనులు చేస్తే ఇప్పటికీ బిల్లులు రాలే

### - విలేకర్లతో కాంట్రాక్టర్ల గోడు

**సూర్య ముత్తారం**



మా బిల్లులు ఇప్పించండి మహాప్రభో అంటూ విలేకరులతో కాంట్రాక్టర్ల గోడు. నాలుగేళ్ల క్రితం పాఠశాల అభివృద్ధికి పనులు చేసిన ఇప్పటివరకు బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు చేశామని, మాకు నిధులు ఇప్పించండి సార్ అంటూ ముత్తారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో కాంట్రాక్టర్లు జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో కాంట్రాక్టర్లు తాత చేరాలు, పింగిలి దేవేందర్ రెడ్డిలు మాట్లాడుతూ గత నాలుగేళ్ల క్రితం పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించా మని, ప్రహరీ గోడ పనులు చేశామని, బిల్లులు మూడు లక్షల రూపాయలు అగ్రిమెంటు కాగా అగ్రిమెంట్ అయినప్పుడు ఉన్న ఏఈ ట్రాన్స్ఫర్ కాగా మరో ఏఈ విధులలో చేరగా ఇంకొక 50 వేల రూపాయలు పని అయితే ఆ పని మొత్తం కంప్లీట్ అయితదని తెలపడంతో మేము ఆ పని చేయడానికి ముందుకు రాగా అప్పుడున్న ఏఈ, అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చే బిల్లులో మీకు 50 వేల రూపాయల బిల్లు పెడతామని చెప్పగా మేము ఆ వర్క్ చేశామని, బిల్లు ఇప్పటికీ వరకు పాఠశాల విద్య కమిటీ ఇస్తలేరని అవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లుల కోసం ఎంపీడీవో, పంచాయతీరాజ్ ఏఈ లను అడుగగా, విద్య కమిటీ నిధుల నుంచి మీకు బిల్లులు ఇప్పిస్తామని తెలిపారని, బిల్లు ఇప్పటివరకు రాలేదని ఎన్నోసార్లు పాఠశాల హెడ్మాస్టర్ ఓదెలను అడగగా మీ బిల్లు ఇంకా రాలేదని దాటవేశారని, పాఠశాల అభివృద్ధికి మేము పనులు చేసి ఆర్థికంగా నష్టపోయామని, ఆ విషయం గ్రామస్తులకు, పాఠశాల అప్పటి విద్య కమిటీ చైర్మన్, డైరెక్టర్లకు కూడా తెలుసని, అయినప్పటికీ తమకు నిధులు ఇవ్వకుండా హెడ్మాస్టర్, విద్యా కమిటీ చైర్మన్ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు కాంట్రాక్టర్లు తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - ఎస్సై ది కొండ రమేష్

**సూర్య ఓదెల**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ స్కూల్ బస్ లను తనిఖీ చేసి డ్రైవర్స్ కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పిల్లలను తీసుకెళ్లే వెహికిల్స్ తప్పనిసరిగా కండిషన్ లో ఉంచుకోవాలని,ఫిట్ నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని స్కూలు బస్సులను నడిపే డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్ వేసుకోవాలి. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని, మద్యం సేవించి వాహనం నడపవద్దని అని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## తక్షశిల పాఠశాలలో వన మహోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**




ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల తక్షశిల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో గ్రీన్ డే ను ఘనంగా నిర్వహించారు. చెట్లే యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిసేలా కార్యక్రమం చేపట్టారు. తక్షశిల హైస్కూల్లో విద్యార్థులచే గ్రీన్ డేను ఘనంగా నిర్వహించారు.చెట్ల పెంపకం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అటవీ శాఖ అధికారి కల్పన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నా రు.మీ ఇండ్లలో జరిగే ప్రతి శుభ కార్యక్రమానికి రెండు చెట్లను నాటాలని తద్వారా అంతరించి పోతున్న అడవుల్ని సంరక్షించిన వాళ్ళం అవుతామని అన్నారు. అనంతరం డీఎఫ్ఓ కల్పనతో పాటు పాఠశాల కరస్పాండెంట్ మడుపు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా చిన్నారులకు మొక్కల పంపిణీ చేపట్టారు.

## సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు రెన్యువల్ చేసుకోండి

### - ఏరియా డీజీఎం (పర్సనల్) పి.అరవింద్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు వైద్య సేవలు పొందేందుకు ఏర్పాటు చేసినటువంటి కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం క్రింద వైద్య సహాయం పొందాలంటే సకాలంలో ఆన్లైన్ ద్వారా లైవ్ సర్టిఫికట్స్ నమోదు చేసుకోవాలని ఏరియా డీజీఎం (పర్సనల్) పి.అరవింద్ రావు ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఆర్జీ-2 ఏరియాలో 3381 మెడికల్ కార్డ్స్ ఉన్నాయని ఇందులో 2559 మంది ఉద్యోగులు మాత్రమే ఆన్లైన్ ద్వారా లైవ్ సర్టిఫికట్స్ నమోదు చేసుకున్నారని వారు తెలిపారు. మిగిలిన వారిలో 492 మంది ఉద్యోగులు ఒక్కరు మాత్రమే నమోదు చేసుకున్నారు. మెడికల్ కార్డ్ పై వైద్య సహాయం పొందాలంటే బార్య భర్తలు ఇద్దరు లైవ్ సర్టిఫికట్స్ తో నమోదు చేసుకోవాలి. ఇంకా మిగిలిన 330 మంది కార్డు దారులు ఇంతవరకు ఎలాంటి సమాచారం లేదు. సింగరేణి సంస్థ అందిస్తూ వైద్య సహాయం పొందాలంటే సకాలంలో లైవ్ సర్టిఫికెట్ ను మీసేవ లేదా ఈ సేవా సెంటర్, ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని, లేకపోతే వైద్య సేవలు పొందలేరని వారు తెలిపారు.

# అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నా, విజయం దక్కించుకోవాలన్నా నిరంతరం సంబంధిత విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకుంటూనే ఉండాలని గ్లోబల్ స్పీకర్, కార్పొరేట్ ట్రెయినర్ రమేష్ వేముకంటి అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బీటెక్ ఎ రివార్డింగ్ క్యారియర్ అనే అంశంపై జరిగిన సెమినార్ లో పాల్గొన్న రమేష్ కమ్యూనికేషన్, ఎంప్లాయిబిలిటీ, సాఫ్ట్ స్కిల్స్, సమయపాలన, మోటివేషన్ లాంటి అంశాలపై సుదీర్ఘంగా వివరించారు. సంబంధిత సబ్జెక్టుల పరిజ్ఞానం తో పాటు జనరల్ స్టడీస్, ప్రొడక్ట్, మార్కెట్, ఎప్పటికప్పుడు మారుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేర్చుకోవాలన్నారు. ముఖ్యంగా ఏఐలో ఒకటి లేదా రెండు టూల్స్ నేర్చుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆన్లైన్ సెమినార్స్ లలో పాల్గొంటూ సర్టిఫికెట్లు పొందాలన్నారు.



ఇవి ఉద్యోగాలకు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. సాంకేతిక కమ్యూనికేషన్స్ నేర్చుకోవాలన్నారు. లోకల్ కారియర్ కాకుండా గ్లోబల్ కారియర్ కావాలన్నారు. అనుభవం కలిగిన అధ్యాపకులు, అలుమిని విద్యార్థులు ఉన్నారన్నారు. అలుమిని విద్యార్థులను సమన్వయం చేసుకుంటూ నిత్యం ఆక్టివ్గా ఉండాలన్నారు. క్లాసుల్లో, సెమినార్లలో విషయం పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ప్రశ్నలు అడగాలన్నారు. నిత్య షెడ్యూల్ తయారు చేసుకుంటేనే రాణిస్తారన్నారు. నిత్యం యాక్టివ్ గా ఉండాలంటే ఏదో ఒక ఆట కనీసం గంట సేపు అయిన ఆడాలని, దీని ద్వారానే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. పరిజ్ఞానం పెంచుకుంటూ పోటీతత్వం అలవర్చు కోవాలన్నారు. లైబ్రరీలో రోజులో ఒక గంట అయినా సమయాన్ని హెచ్చించి దినపత్రికలతో పాటు సబ్జెక్టుకు సంబంధించిన జర్నల్స్ చదవాలన్నారు. విద్యార్థి దశంలో విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని, చేసే వారి దరికి చేరవద్దని సూచించారు. రమేష్ ను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సెమినార్ లో ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, సహాయ అధ్యాపకులు, తృతీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

# నక్కల ఓర్రె మరమ్మతు పనులు చేయించిన ఎమ్మెల్యే

## - కృతజ్ఞతలు తెలిపిన మల్యాల, పోచంపల్లి గ్రామస్తులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామ సమీపంలోని మల్యాల నుంచి పోచంపల్లికి వెళ్లే దారిలో నక్కల వాగు పై అస్తవ్యస్తంగా ఉన్న రహదారిని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నక్కల ఓర్రె పై పైపులు వేసి మొరంపోసి చదును చేసి మరమ్మత్తులు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు నక్కల వాగు పొంగి ప్రవహించడంతో పెద్దపెల్లి మండలం గౌరెట్టి పేట గ్రామానికి చెందిన వ్యవసాయ మహిళ కూలీలు వాగు దాటడానికి ఇబ్బంది పడడంపై గ్రామస్తులు వారిని తాడు సహాయంతో రక్షించిన విషయం తెలిసినదే, ఈ విషయంపై మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేన సదయ్య లు నక్కల ఓర్రె ను పరిశీలించారు. తాత్కాలిక



మరమ్మతులు నిర్మించేందుకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లారు. మల్యాల నుంచి పోచంపల్లి కు వెళ్లే దారిలో రెండు గ్రామాల రైతుల పంట పొలాలు ఉన్నాయి అదేవిధంగా పోచంపల్లి నుంచి మల్యాల రెండు గ్రామాల ప్రజలు వస్తూ పోతుంటారు. ఈ రెండు గ్రామాల మధ్య నక్కల ఓర్రె ఉన్న కారణంగా రైతులు తమ పొలాలకు ట్రాక్టర్లు ఎడ్ల బండ్లు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడడంతో పాటు నక్కల ఓర్రె ఇటీవల కురిసిన వర్షానికి పొంగి ప్రవహించడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై రెండు గ్రామాల రైతులు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ల దృష్టికి తీసుకువెళ్లారు. నక్కల వాగు పొంగి ప్రవహించడం వలన రైతులు పొలాలకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నా విషయం తెలపడంతో దీంతో ఎమ్మెల్యే స్పందించి నక్కల వాగుపై తాత్కాలిక యుద్ధ ప్రాతిపాదికన పైపులు వేసి రహదారికి మరమ్మతులు చేశారు. నక్కల ఓర్రె పై పైపులు వేసి రహదారికి మరమ్మతులు చేయించడం పట్ల ఎమ్మెల్యే విజయ రమణారావు,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కు రెండు గ్రామాల రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఓదెల దేవస్థాన పాలకవర్గంలో ఉప్పుల శ్రావణ్, కొండ శ్రీనివాస్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**






తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఓదెల మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ నూతన పాలకవర్గంలో కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఇద్దరు సీనియర్ కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు చోటు కల్పించారు. మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన కొండ శ్రీనివాస్, వెన్నంపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శ్రావణ్ కుమార్ లను పాలకవర్గంలో సభ్యులుగా ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఓదెల దేవస్థానం నూతన పాలకవర్గ సభ్యులు శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఓదెల దేవస్థానం పాలకవర్గంలో తమకు స్థానం కల్పించినందుకు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు గాజన వేన సదయ్య ల తో పాటు తమకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం కోసం పనిచేస్తామన్నారు. సేవా భావంతో పనిచేస్తూ ఆధ్యాత్మికతను పెంపొందిస్తూ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# SC వర్గీకరణ అమలు పట్ల హర్షం వ్యక్తం చేసిన సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల దీక్ష, పోరాటానికి ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో %ూజ% వర్గీకరణను అమలు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర %ూజ, ూ%, మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ కలిసిన మాదిగ సామాజిక ప్రతినిధులు వర్గీకరణపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఇటీవలి ఎంసెట్ ఇంజనీరింగ్ సీట్లలో వర్గీకరణ ఫలితంగా విద్యారంగంలో మాదిగ విద్యార్థులకు అనుకూల పరిస్థితులు ఏర్పడినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నాము. ఇది మాదిగల విద్యా అభివృద్ధికి మంచి ఊపునిచ్చే మార్గం అవుతుంది. అదేవిధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల్లో కూడా వర్గీకరణ ప్రమోషన్లు అమలు చేయాలనే వినతిని మా అసోసియేషన్ తరపున మంత్రివర్యులకు అందించాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ఉద్యోగుల్లో %ూజ% వర్గీకరణ ప్రమోషన్లు అమలు చేసిన నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం కూడా అదే మాదిరిగా కార్యరూపం దాల్చాలనే అభ్యర్థనను మంత్రి స్వీకరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే ప్రభుత్వం తరఫున %+.ూ%. ద్వారా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున అధ్యక్షులు బొంకురి మోహన్ , జనరల్ సెక్రటరీ సోప్పదండీ దుర్గ ప్రసాద్ , రత్నం పాల్గొన్నారు.



# మొక్కలు నాటడం భవిష్యత్ కు జీవనాధారం.

## - గుడ్ షెపర్డ్ పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



నేడు మనం నాటే మొక్కలు వృక్షా లై భవిష్యత్ తరాలకు జీవనా ధారంగా మారుతాయని గుడ్ షెఫర్డ్ సీనియర్ ఉపాధ్యాయురాలు సోన్నాయి టెంకం మాధవి పేర్కొన్నారు. గురువారం వన మహోత్సవంలో భాగంగా విద్యార్థులతో కలిసి ఆమె పాఠశాల ఆవరణలో విరివిగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత కర్తవ్యం గా మొక్కలు నాటి పోషించాలన్నారు. రోజురోజుకు కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, మొక్కలు నాటడం వలన ప్రాణవాయువు ఉత్పత్తి జరిగి రాబోయే తరాల భవిష్యత్ బాగుంటుందన్నారు. తమ ఇళ్లల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలన్నారు.

# వరిసాగులో మెళకువల పై రైతులకు అవగాహన.

**సూర్య ఎలిగేడు**



నర్సాపూర్ లో కూనారం వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త సతీష్ చంద్ర, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వానకాలం వరి సాగు విధానం,మెలకువల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్ర వేత్త సతీష్ చంద్ర మాట్లాడుతూ వరి పంటలో విత్తన శుద్ధి, విత్తన మోతాదు, ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం, దొడ్డు రకాలు, సన్న రకాలు వాటి పంట కాలాల గురించి దృష్టి సారించాలని వివరించారు. లేత నారు 21 రోజుల్లో నాట్లు వేసుకోవాలని చెప్పారు. నారుమడిలో ట్రీజీ గుళికలను ఒక కిలో చొప్పున వాడుకుని కాండం తోలుచు పురుగు, ఆకు చుట్టు పురుగును రాకుండా నివారించుకో వచ్చున్నారు. ప్రధాన పొలంలో కాలిబాటలు తీసుకోవాలని సూచించారు. సమగ్ర చీడపీడల గురించి వివరించి వాటికి వాడవలసిన పురుగుమందుల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎం. ఉమాపతి, వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్, రైతులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట శ్రీవాణి పాఠశాలల్లో అధికంగా పీజులు వసూల్.

## - స్కూల్ ఆవరణలో బుక్స్, యూనిఫార్మ్స్ అమ్ముతూ విద్యార్థుల నడ్డి విరుస్తున్న యాజమాన్యం

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్

**సూర్య,ఇల్లంతకుంట**

మండల కేంద్రమైన ఇల్లంతకుంట శ్రీవాణి ప్రవేట్ పాఠశాల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, నిబంధనలు పట్టించుకోకుండా పాఠశాల ఆవరణలో ఇష్టానుసారంగా బుక్స్, యూనిఫెమ్స్, షూస్ అమ్ముతున్న అధికారులు పట్టించుకోని పరిస్థితి అని ఏ ఐ ఏస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనీల్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.శ్రీ వాణీ ప్రైవేట్ పాఠశాలలో ఎట్లాంటి ప్రభుత్వాలు అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు, బుక్కులు, యూనిఫ్యామ్స్, పెన్నులు, షూ ,టై వంటి అక్రమంగా అమ్ముతూ లాభార్జన ధ్యేయంగా నడిపిస్తున్నారని, జీవో 1,10,92,42.లను ఉల్లంఘించి మండల కేంద్రంలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచి, పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్ లో పెట్టకుండా, స్మార్ట్ పేర్లను జోడిస్తూ , గ్రౌండ్, నిబంధనలకు అనుగుణంగా విశాలమైన తర్వాత గదులు లేకుండా నడిపిస్తున్నారన్నారు. విద్యాశాఖ అమలు చేస్తున్న మార్గదర్శకాలను పట్టించుకోకుండా మండల కేంద్రంలో శ్రీ వాణీ పాఠశాల తమ ఇష్టానుసారంగా వ్యవస్థను నడుపుతుందన్నారు. విద్యను వ్యాపారంగా మలచే దిశగా తీసుకెళుతోంది. నర్సరీ చదువుకునే విద్యార్థికి యూనిఫామ్ 2000, బుక్స్ కు 4,600 వందలు వసూలు చేస్తున్న హై కోర్టు ఆర్డర్ ఇచ్చింది. అంటు మాట్లాడనివ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నరాన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతోంది. కావున ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించి నడిపిస్తున్న శ్రీ వాణీ పాఠశాల పై తగిన చర్యలు తీసుకొని న్యావిచారణ చేసి చట్ట ప్రకారం శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. విద్యార్థుల చదువులను అడ్డు పెట్టుకొని రక్తం తగినట్లుగా ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి అని మండిపడ్డారు. ఇలానే వ్యవహరిస్తే ఏఐఎస్ఎఫ ఆధ్వర్యంలో పత్యేక దాడులకు వేణుకడము అని హెచ్చరించారు.

### అక్టోబర్ నెల కల్లా

# 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి కావాలి

**- జియో థర్మల్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ల ఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేయండి**

**- సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల సమీక్షలో సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ఆదేశాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ల పనులు వచ్చే అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయాలని, టెండర్ పనులు ఖరారైన మరో 137 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం వెంటనే ప్రారంభించి ఏడాదిలోగా పూర్తిచేయాలని, తద్వారా మొత్తం 504 మెగావాట్ల సోలార్ సామర్థ్యం సాధించాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం సింగరేణి భవన్‌లో ఆయన సింగరేణి చేపట్టిన సోలార్ పవర్, ఇతర వ్యాపార విస్తరణ చర్యలపై లోతుగా సమీక్షించారు. సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో అలసత్వాన్ని సహించేది లేదని, పనులు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని, లేనట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏజెన్సీలను, పర్యవేక్షక అధికారులను ఆయన హెచ్చరించారు. సింగరేణి సంస్థ రామగుండంలో చేపట్టనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలపై సానుకూల నివేదిక వచ్చిన నేపథ్యంలో, ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి అన్ని రకాల చర్యలు అతి వేగంగా



పూర్తి చేయాలని కోరారు. ఈ ప్లాంట్ పూర్తయితే రోజుకు 5 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని, తద్వారా సింగరేణి సంస్థకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున జియో థర్మల్ విద్యుత్తుకు మణుగూరు ప్రాంతంలో అవకాశం ఉందని నివేదికలు తెలుపుతున్నాయని, ఓఎన్జీసితో కలిసి ఇక్కడ అతిపెద్ద ప్లాంట్ ఏర్పాటుకు ఇప్పటికే చర్చలు నడుస్తున్న నేపథ్యంలో, ఉమ్మడిగా ప్లాంట్ ఏర్పాటుకు తక్షణమే సన్నాహాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఓపెన్ కాస్ట్ గనుల డంపుల పైన పవన విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు అధ్యయనం త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని తో పాటు ఇతర ఓపెన్ కాస్ట్ గనుల్లో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలపై కూడా అధ్యయనం జరపాలని, నివేదికలు వెంటవెంటనే రూపొందించాలని, దీనికోసం అధికారులు ప్రత్యేక దృష్టితో, అంకితభావంతో పని చేయాలని మరోసారి తెలియజేశారు. రాజస్థాన్ రాష్ట్రంలో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ వారితో కలిసి అక్కడ 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఇప్పటికే ఒప్పందం కుదిరిన నేపథ్యంలో త్వరలోనే ఒక ఉన్నతస్థాయి అధికారుల బృందం అక్కడికి వెళ్ళనున్నదని తెలిపారు. ఏమైనప్పటికీ పనుల పట్ల అలసత్వం పనికిరాదని, చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, జీఎం (సిడిఎన్)ఎస్డీఎం సుభాని, జీఎం (సి.పి.పి.) ఐత మనోహర్, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిరంజీవులు, పవర్ ప్రాజెక్ట్స్ శాఖ అధిపతి విశ్వనాథరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఏర్పాటు చేయాలి

**- బి కే ఎస్ ఆధ్వర్యంలో వినతి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

యాసంగిలో పండించిన సన్న వడ్లకు బోనస్ ఇప్పించాలని, అలాగే రైతులకు సరిపడే యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని, క్రాఫ్ట్ డ్యామేజ్ డబ్బులు వెంటనే నేరుగా రైతుల ఖాతాలో జమ చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, అలాగే వ్యవసాయ అధికారి,జిల్లా వెటర్నరీ అధికారులకు వేర్వేరుగా కలిసి వినతి పత్రం అందజేశారు. జగిత్యాల జిల్లాలో యాసంగి సీజన్ లో పండించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్మిన సన్న వరిధాన్యంకు ఇంతవరకు బోనస్ డబ్బులు రాలేదనీ అన్నారు. రైతులకు బకాయి పడ్డ రావల్సిన బోనస్ డబ్బులు



వెంటనే అందజేయాలని అలాగే జిల్లాలో యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులకు యూరియ అందుబాటు లేకుండా చేస్తున్నారనీ నాలుగు బస్తాలు అవసరం ఉంటే ఒకటి మాత్రమే ఇస్తున్నారనీ అన్నారు. రైతులకు గతంలో మాదిరిగా అవసరం ఉన్నంత మేరకు సరఫరా చేయాలని కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులు,దానికి సహకరించే అధికార్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గత ఆరు నెలలుగా మండల పశువైద్య కేంద్రాలలో మందులు సరఫరా నిలిచిపోయిందని మందుల కొరత లేకుండా చూడాలని కోరుతూ జిల్లా బి కే ఎస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు జిల్లా ఇన్చార్జ్ చేపూరి విజయభాస్కర్, కసిడి లక్ష్మారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్ప రాజేందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు నోముల నరసింహారెడ్డి, ముద్దం గంగారెడ్డి,మిట్టపల్లి తిరుపతి రెడ్డి,చల్ల సురేందర్,ఏనుగు తిరుమల్, బూస మల్లేశం,తిరుమల శంకర్, బి కే ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో అన్ని విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**- అడిషనల్ డిజిపి అబిలాష్ బిస్త్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పోలీస్ స్టేషన్‌లోని అన్ని విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అడిషనల్ డీజీపీ అభిలాష్ బిస్త్ అన్నారు. గురువారం పెద్దపల్లి డిసిపి కార్యాలయంలో పెద్దపల్లి జోన్ పరిధిలో డిసిపి, ఏసిపి, మహిళా, పోలీస్ అధికారులు, సిబ్బంది తో అడిషనల్ డీజీ సమావేశం నిర్వహించారు. ముందుగా సమావేశానికి విచ్చేసిన అడిషనల్ డీజీపీ కి పెద్దపల్లి డిసిపి మొక్కను అందజేసి స్వాగతం పలుకగా, ఏఆర్ సిబ్బంది గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు,సిబ్బందికి డ్యూటీ,కుటుంబ పరమైన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బంది, పురుషులతో సమానంగా పిటిషన్ ఎంక్వయిరీ, బ్లూ క్లోట్స్, పెట్రోలింగ్ డ్యూటీ, నైట్ డ్యూటీ, కోర్ట్ డ్యూటీ, పోలీస్ స్టేషన్ డ్యూటీలతో పాటు బయట డ్యూటీలు చేయడానికి దైర్యంగా సిద్ధంగా ఉన్నాడాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో స్కూటీలు, మహిళా సిబ్బందికి డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు. గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, ఎస్ఐలు పాల్గొన్నారు.



## నవోదయ విద్యాలయాల్లో చదువుతో పాటు విభిన్న రంగాల్లో శిక్షణ

**- జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 33 వ "రీజనల్ లెవెల్ ఖో ఖో మీట్" ముగింపు వేడుకలు గురువారం సాయంత్రం జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథి గా హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ నెల 29 నుండి 31 వరకు జరిగిన ఈ పోటీల్లో నవోదయ విద్యా సమితి ప్రాంతీయ స్థాయిలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న నవోదయ విద్యాలయాలకు చెందిన 489 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఓవరాల్ ఛాంపియన్‌గా బీదర్ నవోదయ టీం నిలిచింది. వివిధ విభాగాల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు చదువుతో పాటు విభిన్న రంగాలు, క్రీడలలో శిక్షణ ఇస్తున్నాయని, విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ పి.మంగతాయారు, చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్, నవోదయ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఏపీఎంకు ఘన సన్మానం

**సూర్య మేడిపల్లి**



గత కొన్ని సంవత్సరాలుగా మేడిపల్లి మండలంలో ఏపీఎంగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న అశోక్, ఇబ్రహీంపట్నం నుండి బదిలీగా వచ్చిన ఏపీఎం శంకర్ లను గురువారం రోజు మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, ఫ్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల ఏపీఎం రత్నాకర్, సీసీలు శ్రీనివాస్, రాజు, రాజేశ్వరిలు పాల్గొన్నారు.

## ఆగస్టు 6న దివ్యాంగుల మహా గర్జన

**- జగిత్యాలకు మందకృష్ణ మాదిగ రాక**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పేదల పెద్ద కొడుకు సబ్బండ అణగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పోడేటి సునీల్, కో ఇన్చార్జ్ నల్వాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో పెన్షన్ దారులు, దివ్యాంగులు, వృద్ధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ దారులు అందరికీ ఎన్నికల సమయంలో పెన్షన్లు పెంచుతానని హామీ ఇచ్చిందని, హామీ ఇచ్చి ఇప్పటి వరకు పెంచకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆగస్టు 13న చలో హైదరాబాద్ దివ్యాంగుల మహాగర్జన విజయవంతం చేయడంలో భాగంగా ఆగస్టు 6న జగిత్యాల ఎల్ జి గార్డెన్ లో దివ్యాంగుల మహా గర్జన నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు మందకృష్ణ మాదిగ వస్తున్నారని ఈ సభను వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు ఇతర పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్, పెన్షన్ దారులు, వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగాదేవి పరమశివుని విగ్రహ ప్రతిష్ట

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో పెద్దవాగు నది తీరాన గంగమ్మ కమిటీ ఆధ్వర్యంలో గంగాదేవి పరమశివుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. పండితులు కృష్ణ ప్రసాద్ శర్మ, సంతోష్‌లు ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బెల్లపు అన్నం వండుకొని, బోనం నెత్తిపై పెట్టుకుని జంబి గద్దె నుండి పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య,భక్తి పాటలతో పెద్దవాగు గంగమ్మ తల్లికి మా పిల్లలు, కుటుంబ సభ్యులు బాగుండాలని మనసారా మొక్కుకొని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులందరికీ అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,గంగమ్మ తల్లి కమిటీ సభ్యులు, గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు,గంగపుత్ర సంఘ సభ్యులు, దాతలు డాక్టర్ కాటిపెల్లి నారాయణరెడ్డి,సింగని వీరేందర్,సురభి భూంరావు, విగ్రహ దాతలు ఉట్నూరి రవి,మరిపెల్లి నారాయణ గౌడ్,చెన్నమనేని వంశీయులు,మండల నాయకులు, గ్రామ నాయకులు,యువకులు,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణ తనయుడు నిశ్చితార్థ వేడుక

**- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ L.రమణ కుమారుడు కార్తీక్ నిశ్చితార్థ వేడుకకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. గురువారం హైదరాబాదులో ఫంక్షన్ హాల్లో జరిగిన నిశ్చితార్థ వేడుకకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలతో కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరయ్యారు.

# పదవి విరమణ పొందిన కమిషనరేట్ డీసీపీ అడ్మిన్ రాజు

సూర్య-గోదావరిఖని

పోలీసుశాఖకు సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన రామగుండం పోలీస్ కమిష నరేట్ డీసీపీ అడ్మిన్ సి.రాజును మంచిర్యాల డీసీపీ భాస్కర్‌తో పాటు మిగతా అధికారులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ మేరకు గురువారం ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ రాజుతో పాటు ఇన్స్పెక్టర్ ఎన్.నరేష్ బాబు, ఆర్ఎస్ఐ జె.సమ్మయ్యను సన్మానించి సత్కరిం చారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మాట్లా డుతూ గతంలో పోలీసు శాఖ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణ మైన అధికారులు పదవి విరమణ పొందడం



జరుగుతుందని, వారి సేవలను పోలీసు శాఖ ఎప్పుడు మరిచిపోదని అన్నారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి విరమణ పొందినవారు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడ పాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమిషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందు బాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహ నంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో 13 బెటాలియన్ కమాండెంట్ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎఆర్ ఏసిపి ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి హరీష్, కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులకు ఘన సన్మానం

సూర్య కరీంనగర్



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి పదవీ విర మణ పొంది న ముగ్గురు పోలీస్ అధికారులకు ఘన సన్మానం, వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ.నిరంజన్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది సమక్షంలో సన్మానం చేయడం జరిగింది. దాసరి రాజేందర్ (ఎస్.ఐ.), ఇనుగంట్ల గోపాల్ రెడ్డి (ఏఎస్ఐ), వై. చంద్రమౌళి (ఏఎస్ఐ) పదవీ విరమణ పొందారు. వీరంతా సుదీర్ఘకాలం పోలీస్ విభాగంలో నిబద్ధతతో సేవలందించారని, వారి సేవలు అందరికీ ఆదర్శంగా నిలు స్తాయని సీఐ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

## దాచారంలో స్కూల్ విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన

సూర్య ఇల్లంతకుంట



మండలంలోని దాచారం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థిని విద్యార్థులకు మిషన్ పరివర్తన, నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగం నియంత్రణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మంద జనార్ధన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మత్తుపదార్థాల వాడకం వలన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బలహీనపరచడంతో పాటు కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధికి కూడా పెద్ద అడ్డంకిగా మారతాయన్నారు. విద్యార్థిని విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,తమ లక్ష్యాలను తెలుసుకొని, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు రాణి, ఉపాధ్యా యులు తూముకుంట నరేందర్ రెడ్డి, దావీద్, సంజీవ్, విద్యార్థినీ, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహనన

సూర్య బోయినపల్లి



మండలంలోని జగ్గరావుపల్లి గ్రామం లో క్షయ వ్యాధిపై అవగా హనను టీబీ ముక్త్ భారత్ అభి యాన్ ద్వారా మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్య అధికారి డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు.

**- డాక్టర్ శిరీష మాట్లాడుతూ**

షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాళికా వ్యాధులు, పొగ తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారలకు మించి దగ్గు జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం,బరువు తగ్గడం వున్నవారు. తేమడ పరీక్షలు చేయించుకోవాల్సింది గా సూచించారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ నిర్వహించిన కార్యక్రమంలో 78 మంది కి పైగా టీబీ స్క్రీనింగ్ చేశామని 15 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించమన్నారు. 06 మంది సింటామెటిక్ వాళ్ళని ఎక్సరే సిరిసిల్ల మెడికల్ కాలేజీ రేడియోలాజి ల్యాబ్ కి పంపించామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు. అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూపాయలు పౌష్టి కహారం కోసం ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, సూపర్‌వైజర్లు, అరవింద్, కృప, (STS) గంగాధర్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్, ఆరోగ్య కార్యకర్త పద్మ, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా తూంకుంట మోహన్ రెడ్డి

**- ప్రధానకార్యదర్శిగా కొయ్యడ రాజయ్యలు**

సూర్య ఇల్లంతకుంట





ఇల్లంతకుంట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు గా మండల కేంద్రమైన ఇల్లంతకుంట చెందిన తూంకుంట మోహన్ రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కొయ్యడ రాజయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కేంద్రంలో విశ్రాంత ఉపాధ్యాయ ఉద్యోగుల సమావేశం జరిగింది.జిల్లా పెన్షనర్ల సంఘం ఎన్నికలు నిర్వహించగా, మండల పెన్షనర్ల ఉద్యోగులు కార్యవర్గాన్ని ఎన్నుకోగా కోశాధికారిగా సార మల్లేశం, అసోసియేట్ అధ్యక్షునిగా ఏ. తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షురాలుగా సాధుల అరుణ, జాయింట్ కార్యదర్శి గా పందుగ వెంకటి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా యామ మైసయ్య, ప్రచార కార్యదర్శి గా షాబుద్దీన్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కే. మోహన్ రెడ్డి,సి హెచ్. బాలనాగాచారిలు ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో జిల్లా పెన్షనర్ల సంఘ సభ్యులు టివి లక్ష్మణరావు, ఎన్నికలాధికారి, పరిశీలకులుగా వి. రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎం. బాలరాం, ప్రధాన కార్యదర్శి సిహెచ్ సుధాకర్, మండల పెన్షనర్ల సంఘ మాజీ అధ్యక్షులు కట్ట నర్సింహారెడ్డి, సభ్యులు ఎస్ హరీకుమార్ రావు,ఎస్. వెంకటరెడ్డి, బిరెడ్డి ప్రతాపరెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గాన్ని సన్మానించి,శు భాకాంక్షలు తెలిపారు.

## పదవీ విరమణ అనంతరం శేష జీవితం గడపాలి

**- జీఎం బండి వెంకటయ్య**

సూర్య సెంటినరీ కాలనీ



పదవీ విరమణ అనంతరం శేష జీవితం గడపాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలోని సెక్యూరిటీ విభాగంలో జమేదార్‌గా విధులు నిర్వహించిన జె.సంపత్ విజయ్ కుమార్ బుధవారం ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా జీఎం కార్యాలయం నందు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ విరమణ పొందిన జె.సంపత్ విజయ్ కుమార్‌ని శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. సింగరేణిలో వివిధ హోదాలలో 38 సంవత్సరాల 4 నెలలు విధులు నిర్వహించి సెక్యూరిటీ విభాగంలో జమే దార్‌గా అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయమని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. వారి ఉద్యోగ విరమణ అనంతరం వారి యొక్క శేష జీవితం అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడ పాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డీజీఎం (పర్సనల్ & అధికార ప్రతినిధి) పి.అరవింద్ రావు, సివిల్ డీజీఎం ధనుంజయ, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, సీనియర్ ఎస్టేట్స్ సునీత, పర్చేస్ ఎస్ఈ పండరీనాథ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం లు వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారి సధన్, ప్రోగ్రామర్ అశ్వనీ, అన్ని సంఘాల నాయకులు, జీఎం ఆఫీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సేవ సమితి ఇల్లంతకుంట మండలం కమిటీ సభ్యులు ఎన్నిక

సూర్య ఇల్లంతకుంట

అఖిల భారత అయ్యప్ప స్వామి దీక్ష ప్రచార సేవ సమితి మండల కమిటీ సింగిరెడ్డి రమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా కొండ్ర వెంకట్ రెడ్డి, గోగురి శ్రీని వాస్ రెడ్డి, దోమ్మాటి కిషోర్, బొల్లం వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నాగ సముద్రాల రాజు, సహాయ కార్యదర్శిగా రెడ్డి మధుకర్ రెడ్డి, భూర్ల సంతో ష్, కోశాధికారిగా ముత్యాల మధుకర్ రెడ్డి,సహాయ కార్యదర్శిగా గొట్టిపర్తి యాదగిరి గౌడ్, ప్రచార కార్యదర్శులు గా కామల్ల శ్రీనివాస్, మునిజ భూపతి గౌడ్, వైద్య విభాగ ప్రతినిధి కూనబోయిన సుధాకర్, వోల్లాల పర్శరాం, విద్య విభాగ ప్రతినిధి గా తూంకుంట మోహన్ రెడ్డి, నాగ సముద్రాల బాలకృష్ణ, సంప్రదాయ సాంస్కృతిక ప్రతినిధి ఉమ్మారెడ్డి లక్ష్మారెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, యువ విభాగ ప్రతి నిధి గా అనగోని అవినాష్, మామిడి ప్రదీప్, కార్యవర్గ సభ్యులు గా బొల్లం రాం సాగర్, కోడిముంజ రవి, బొల్లారం ప్రసన్న, కాసారం పర్శరాం గౌడ్, బండారి అనీల్, మల్లమారి రాజలింగం, మామిడి రవి, గొడుగు శేఖర్, చల్ల రాజు, బొల్లం శ్రీనివాస్ గౌడ్‌లు ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులు గా బిళ్ళ రఘు,ఈదుల రవీందర్ రెడ్డి, కట్ట ఎల్లారెడ్డి, పెద్ది రాజు,గౌరవ సలహాదా రులు గా ఎర్రోజు గోపాల్ చారి,కామల్ల ఎల్లయ్య, సామ మధన్మోహన్ రెడ్డి,నలమచు శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.

## రాజన్న ఆలయ సిబ్బంది పదవీ విరమణ

సూర్య వేములవాడ



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సహాయక ఇంజనీర్ (సివిల్)గా పని చేస్తున్న ఆర్ లక్ష్మణ్, జి లక్ష్మణ్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రాధా బాయి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు గురు వారం చిరు సత్కారం అందజేశారు. అనంతరం ఆలయ యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్ర పటం, ప్రసాదము అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓతో పాటు, యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఈఈ, డిఈఈలు, ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీటీసికి మోసపూరితమైన బెదిరింపు కాల్స్

సూర్య చందుర్తి



చందుర్తి తాజా మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ కు గత ఐదు రోజుల నుండి గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఫైనాన్సుకు సంబంధించిన లోన్ డబ్బులు కట్టాలని తప్పుడు మోసపూరిత మైన బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయని తనకే కాకుండా తన తోటి మిత్రులకు బంధువులకు పలు రకాలైన గుర్తుతెలియని ఫోన్ నెంబర్లనుండి లోన్ డబ్బులు చెల్లించాలని బెదిరింపు కాల్స్ వస్తున్నాయని గురువారం రోజున చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో తనను బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఎలాంటి లోన్ తీసుకోలేదని అలాంటి కావాల్సిన నమ్మవద్దని ప్రజలలో ప్రజా ప్రతినిధినిగా గౌరవం ఉందని నన్ను అగౌరపరచడానికి పలువురు కుట్రలు చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# లక్ష్యాధికారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం....

## - తుర్క కాశాల ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తా - ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ హామీ

## - స్టోన్ కటింగ్ మిషన్ల పంపిణీ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

బండలు కొట్టుకుని దుర్భర జీవితాలను అనుభవిస్తున్న తుర్క కాశాలను లక్ష్యాధికారులుగా చేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ తెలిపారు. హైద్రాబాద్ అబిడ్స్ లోని సియాసత్ ఆడిటోరియం లో ఎమ్మెల్సీ అధ్యక్షతన తురక కాశాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న తుర్క కాశల జీవన స్థితిగతులు తెలుసుకునేందుకు గత కొన్ని రోజులుగా తమ ప్రత్యేక బృందం ద్వారా రాష్ట్రం అంతటా వివరాలు సేకరించామన్నారు. రాష్ట్రంలోని 25 జిల్లాల్లో తుర్క కాశాలు ఉన్నారని, వారిలో 95 శాతం పేదరికంలోనే మగ్గుతున్నట్లు బృందం ద్వారం తెలుసుకున్నట్లు వెల్లడించారు. కొందరు కాళ్లు, చేతులు, కండ్లు పోగొట్టుకుని అంగవైకల్యంతో బాధపడుతున్నారని వారి పరిస్థితులను గమనించానని చెప్పారు.



మరికొందరు ప్రాణాలు కోల్పోగా ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డ పరిస్థితులు తనను బాధించాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్సీ అయిన నాడే పేద కుటుంబాల్లో లక్ష మందిని లక్షాధికారులు చేద్దామని నిశ్చయించుకున్నట్లు తెలిపారు. రాజీవ్ యువవికాస్ ద్వారా ఎక్కువ మందికి లబ్దిని చేకూరేలా ప్రయత్నం చేస్తానన్నారు. కుల వృత్తినే నమ్ముకుని బతుకున్న వారి వివరాలు తీసుకుని మొదటి దఫాగా కొందరికి స్టోన్ కటింగ్ మిషన్ల ఇచ్చేందుకు నిర్ణయించామని తెలిపారు. ఇందులో భాగంగా వంద మంది వృత్తిదారులకు స్టోన్ కట్టింగ్ పంపిణీ చేసినట్లు చెప్పారు. తమ సమస్యల పరిష్కారానికి అందరు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. గత టిఆర్ఈఎస్ ప్రభుత్వంలో 5 వేల కోట్ల బడ్జెట్ కావాలని డిమాండ్ చేశానని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధిక బడ్జెట్ కేటాయించేలా కృషి చేస్తానన్నారు. పేదవారిని ఆదుకోవడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం ద్వారా ఎక్కువ మంది యువకులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని, ఇటువంటి సభలు మరెన్నో భవిష్యత్తులో జరుపుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తుర్క కాశ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, లీగల్ అడ్వైజర్ సయ్యద్ యామిన్ భాషా, తదితరులు ఉన్నారు.

### పేదల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్న ఎమ్మెల్సీ

**- షేక్ బడే సాబ్, తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



నిరుపేద తురక కాషాయాల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కృషి చేస్తున్నారని తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాళ్లు కొట్టుకుంటూ దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న తురక కాశాల జీవన విధానం పట్ల, వారి కష్టాల పట్ల చాలించిన ఎమ్మెల్సీ వారి సంక్షేమం కోసం కృషి చేసేందుకు నడుం బిగించారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వారికి స్టోన్ క్రషర్ మిషన్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

### మనసున్న మహారాజు అమీర్ ఆలీ ఖాన్

**- సయ్యద్ షరీఫ్, తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



లక్ష మందిని లక్ష్యధికారులను చేయడమే తన లక్ష్యంగా ఏర్పాటు చేసుకొన్నా ఎమ్మెల్సీ అమీర్ ఆలీఖాన్ మనసున్న మహారాజు అని తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్ ప్రశంసలు వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఎంతోమంది నిరుపేదలకు విద్య, వైద్యాన్ని అందించి పేదల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప వ్యక్తి అమీర్ అలీఖాన్ అని పొగిడారు.



## పదోన్నతి పొందిన ఏఎస్ఐకీ వీడ్కోలు

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన నర్సయ్యకు ఎస్ఐగా పదోన్నతి పొందడంతో మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి,వీడ్కోలు కలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీరు సమస్య రాకుండా చూడాలి. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

## సొసైటీ సీఈఓ సేవలు అభినందనీయం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో సొసైటీ కార్యాలయంలో సొసైటీ సీఈవోగా విధులు నిర్వహించిన నర్సింలు సేవలు అభినంద నీయమని, మండల కేంద్రంలోని శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు చెప్పారు. గురువారం సీఈఓ నరసింహులు పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయనను సంఘ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ పొందే వరకు రైతులకు అందుబాటులో ఉండి సేవలు చేశాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, సొసైటీ ఇన్చార్జి సీఈవో రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.






## పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

### - జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా పశుసంవర్ధక అధికారి డా. కె. సంజయ్ కుమార్ కి ఘన సన్మానం పదవీ విరమణ సందర్భంగా కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కార్యక్రమం లో కామారెడ్డి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గౌరవ డాక్టర్ కె. సంజయ్ కుమార్ పదవీ విరమణను పురస్కరించుకొని, సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , డా. సంజయ్ కుమార్ ని శాలువాతో సత్కరించి, ఆయన సేవలను అభినందించారు. "డా. కె. సంజయ్ కుమార్ సేవలు ప్రశంసనీయం. వారు పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను," అని కలెక్టర్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, అడిషనల్ కలెక్టర్ చందర్, జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు, టీజీవోస్ నాయకులు దేవేందర్ శ్రీనివాస్ రెడ్డి,మరియు ఇతర టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కోర్టు సమస్యలపై పరిష్కారం చూపాలి

### - బార్ అసోసియేషన్ అధ్వర్యంలో ప్రభుత్వ విప్ కు వినతి

**సూర్య, వేములవాడ**

వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను కలిసి కోర్టు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండ రవి మాట్లాడుతూ వేములవాడ కోర్టు బిల్డింగ్ పైన మొదటి అంతస్తు నిర్మాణం పనులకు నిధులు మంజూరు కావడం జరిగిందని, దానికి సంబంధించి టెండర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణం చేపట్టాలని,అడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మంజూరు, కోనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టు పరిధిలో కలపాలని తదితర పలు సమస్యలపై వినతి పత్రంలో కోరగా ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. అనంతరం శాలువాతో ప్రభుత్వ విప్ ను కార్యవర్గం సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్, కనపర్తి రాజశేఖర్ ఉన్నారు.

## తెలంగాణ అంటేనే కమ్యూనిస్టులు: సిపిఎం

**సూర్య- బిక్కనూర్**



తెలంగాణ అంటేనే కమ్యూనిస్టులని,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ వెల్లడించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడిన మాటలు సిగ్గుచేటని, కమ్యూనిస్టులు బిజెపిలో చేరాలని పిలుపునివ్వడం అతని దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. అసలు తెలంగాణ అంటేనే పోరాట చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల సారథ్యంలో జరిగిన విషయాన్ని బిజెపి మర్చిపోతుందని తెలంగాణ ప్రాంతంలో 3 వేల గ్రామాలకు విముక్తి కలిగించి,పది లక్షల ఎకరాల భూములను దొరల నుండి పేద ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని,అలాంటి కమ్యూనిస్టులను మతోన్మాద బిజెపిలో చేరాలని అనడం అవివేకం అవుతుందని అన్నారు. కమ్యూనిస్టులు ప్రజల విముక్తి కోసం పోరాటం చేస్తే బిజెపి ఆర్ఎస్ఎస్ మాత్రం బ్రిటిష్ వాళ్లకి అనుకూలంగా పనిచేసిన చరిత్ర వాళ్లది అలాంటివాళ్లు ఇప్పుడు కమ్యూనిస్టులను మారమనడం సిగ్గుచేటన్నారు. వెంటనే రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు తన మాటలను వెనక్కి తీసుకొని కమ్యూనిస్టులకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకుడు వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మొతిరం నాయక్,కొత్త నర్సింలు,జిల్లా కమిటీ సభ్యులు ముధాం అరుణ్ పాల్గొన్నారు.

## ఏపిఎం జగదీష్ సేవలు మరువలేనివి

**సూర్య, నాగిరెడ్డి పేట్**



గత పది సంవత్సరాలుగా నాగిరెడ్డిపేట మండల ఏపీఎంగా పనిచేసిన కె.జగదీష్ కుమార్ సేవలు మరువలేనివని మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత మరియు సిబ్బంది కొనియాడారు.సాధారణ బదిలీల్లో భాగంగా మద్నూర్ మండలానికి బదిలీపై వెళ్లిన ఏపీఎం జగదీష్ కుమార్కు గురువారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో సీసీలు,వివోఏలు మండల సమాఖ్య సిబ్బంది,అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపిఎం యొక్క సేవలను 10 సంవత్సరాలు ఉన్నటువంటి ఆప్యాయత సంబంధాలను అందరితో కలిసిమెలిసి ఉన్న జ్ఞాపకాలను కొనియాడడం జరిగింది.ఏపీఎం జగదీష్ కుమార్ ఎక్కడున్నా ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఏపీఎం జగదీష్ కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు మీ అందరితో కలిసి మెలిసి పనిచేయడం ఎంతో ఆనందాన్ని ఒక పక్కన అందర్నీ నుండి వెళ్లిపోవడం కూడా ఎంతో బాధాకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీసీలు దత్తు,రమేష్,నారాయణ,సాయిలు,రషీద్,శ్రీనివాస్ రెడ్డి, సుజాత,స్త్రీనిధి అమల అకౌంటెంట్ రాజు,ఆపరేటర్ రవి అన్ని గ్రామాల వివోఏలు అటెండర్ ప్రదీప్ పాల్గొన్నారు.